RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 158 ‖ ఆదిలాబాద్ ‖ మంగళవారం,నవంబర్ 12, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

### అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

వైరా, నవంబర్ 11(ఎ.ఎం.ఎస్):భారతరత్న, డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఖమ్మం ముస్తాఫానగర్లో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఆయన చిత్రపటానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్, రాయల నాగేశ్వరరావు, మేయర్ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

### అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుక్స్ పంపిణీ

ఆదిలాబాద్, నవంబర్ 11(జి.ఎన్.ఎస్):భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న, అబ్దుల్ కలాం జయంతిని తెలంగాణ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్, ఉమీద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చిలుకూరి లక్ష్మీ నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. దేశంలో విద్యారంగా అభివృద్ధికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదని వక్తలు పేర్కొన్నారు.




ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ ఆవరణలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం.ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఉన్నతాధికారులు.



స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన సీఎం.

# అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు ఆటంకంగా బీఆర్ఎస్

- బీఆర్ఎస్ వైఖరిని బీసీ సంఘాలు నిలదీయాలని సీతక్క పిలుపు
- బీజేపీ బీ టీంగా కేసీఆర్ అండ్ కో
- అందుకే ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం
- ధర్నా చౌక్ ఎత్తేసిన వాళ్లే ధర్నాలకు దిగుతున్నారు
- అప్పుడు అణచి వేత..ఇప్పుడు అవాస్తవాలు
- ఎంత ఉప్పు తింటే అంత దూప
- బీఆర్ఎస్ చేసిన అప్పులూ వడ్డీలకే రూ. 54 వేల కోట్లు
- సామాజిక న్యాయాన్ని, లౌకిక వాదాన్ని నిలబెట్టేందుకే ఎన్నికల ప్రచారం
- బీఆర్ఎస్ పై మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్ :బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు ఆటంకంగా బీఆర్ఎస్ మారిందని, అందుకే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు బీఆర్ఎస్ అడ్డుపడుతుందని ఫైర్ అయ్యారు. సోమవారం నాడు సచివాలయంలో తనను కలసిన మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు, మహారాష్ట్ర ఎన్నికలు, కుల గణన వంటి అంశాలను ప్రస్తావించారు. కుల గణన కోసం వచ్చే అధికారులను నిలదీయాలని కేటీఆర్ పిలుపు ఇవ్వడాన్ని మంత్రి సీతక్క తప్పుబట్టారు. కులగణనను అడ్డుకునేలా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ను బీసీ సంఘాలు నిలదీయాలని విజ్ఞప్తి చేసారు. కులగణనకు అడ్డుపడుతున్న బీఆర్ఎస్ వైఖరిని కుల అన్ని కుల సంఘాలు ఎండగట్టాలని కోరారు. కుల గణనను అడ్డుకుంటే బీసీ ద్రోహిగా బీఆర్ఎస్ మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. విదేశాల నుంచి రప్పించి మరీ బీఆర్ఎస్ కుటుంబ సర్వే చేసి ప్రజలకు నయా పైసా ప్రయోజనం చేయలేదన్నారు. సామాజిక వర్గాల వారిగా జనాభా లెక్క తేలితేనే సంక్షేమ వాటా సాధ్యమవుతుందన్నారు. తాము చేపట్టిన ఇంటింగి సమగ్ర సర్వేను బహిష్కరించడం అంటే తమ హక్కులను, అభివృద్ధిని వదులుకోవడమే అవుతుందన్నారు సీతక్క. మేమెంతో.. మాకంత అన్న నినాదం నిజం కావాలంటే సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. క్లబ్బులు, పబ్బులు బంద్ అయ్యాక కొందరు నేతలు అరాచకంగా తయారయ్యారని, విజ్ఞత లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ చెప్పుడు మాటలు నమ్మకుండా గత పదేండ్లలో జరిగిన నష్టాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి..ఎంత రుణ మాఫీ జరిగిందో ఆలోచించాలన్నారు. అట్టడుగు వర్గాలకు అందబోయే ప్రయోజనాలను అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇంటింటి సర్వే ను వ్యతిరేకిస్తుందని సీతక్క చెప్పారు. ఒక్క కేసీఆర్ కుటుంభానికి తప్ప ఏవరికీ లబ్ది జరగకూడదనే ఉద్దేశంతోనే ఇంటింటి సర్వేను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని సీతక్క మండిపడ్డారు. ఇంటింటి సర్వే వద్దనుకుంటే ఎవరికి నష్టమో ప్రజలు ఆలోచించుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మహారాష్ట్రలో బీజేపీకి లబ్ది చేకూర్చేందుకు బీఆర్ఎస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. కేసులు నుంచి తప్పించుకునేందుకు బీజేపీకి బీ టీం గా బీఆర్ఎస్ పనిచేస్తోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి నుంచి పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అందులో భాగంగానే పదే పదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో చేతిలో చిల్లి గవ్వ లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారని మంత్రి సీతక్క గుర్తు చేసారు. ఉచిత రవాణ పథకంపై దుష్ప్రాచారం చేస్తూ..ఆటో డ్రైవర్లను ఉసి గొల్పి ధర్నాలు చేయిస్తుందని తెలిపారు. ఓలా, ఉబర్ క్యాబ్లు, బైక్ టాక్సిలకు ప్రగతి భవన్ లో పచ్చా జెండాలు ఊపి ప్రారంబించినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. కోట్లాదిమంది మహిళలకు అన్యాయం చేసేలా బీఆర్ఎస్ కుట్రలుల పన్నుతోందని ఫైర్ అయ్యారు.

తమ హయాంలో రూ. లక్ష రూపాయలు కూడా పంట రుణమాఫీ చేయని బీఆర్ఎస్ ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపించడం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ హాయంలో 20 లక్షల మంది రైతులకు పైసా రుణమాఫీ కాలేదని గుర్తు చేసారు. విడతల వారిగా చేసిన రుణ మాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదన్నారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం..కేవలం 27 రోజుల్లోనే 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు మంత్రి సీతక్క. గత ప్రభుత్వం రుణ మాఫీ చేయకపోవడంతో ఎంతో మంది రైతులను బ్యాంకులు బ్లాక్ లిస్టు లో చేర్చడం, పలు సాంకేతిక సమస్యల కారణంగా మిగిలిన రైతులకు రుణ మాఫి ఆలస్యమవుతోందన్నారు. అయితే ఏక కాలంలో తాము పంట రుణ మాఫీ చేస్తుంటే బీఆర్ఎస్ సహించలేక అవాస్తవాలు ప్రచారం చేస్తుందన్నారు మంత్రి సీతక్క. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు సీతక్క తెలిపారు. సామాన్యుల గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన బీఆర్ఎస్ చేయలేదని, తాము మాత్రం 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తూ.. వారిని ఆర్థికతంగా బలోపేతం చేస్తున్నామన్నారు. మహిళలకు బీఆర్ఎస్ ఎగ్గోట్టిన వడ్డీలను సైతం తాము బ్యాంకులకు చెల్లించినట్లు గుర్తు చేసారు. బీఆర్ఎస్, దాని మిత్రపక్షం బీజేపీలు కలిసి రూ. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200 కి పెంచగా..తమ ప్రభుత్వం పేదల వంటింటి భారాన్ని తగ్గించేందుకు రూ. 500 కే సిలిండర్ అందిస్తున్నామన్నారు.

పదేళ్లలో లక్ష ఉద్యోగాలు సైతం బీఆర్ఎస్ ఇవ్వకపోతే..తాము కేవలం ఆరు మాసాల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఐదేల్ల కాలం కోసం ప్రజలు తమను ఎన్నుకున్నారని, ఈ ఐదేల్లలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. గూడు లేని పేదలకు కాంగ్రెస్ గత ప్రభుత్వాలు లక్షల ఇండ్లు ఇచ్చాయని అదే తరహాలో ఇప్పుడు కూడా రూ. 5 లక్షలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అణచివేత..విపక్షంలో ఉన్నప్పుడు అవస్తవాలు చెప్పడమే బీఆర్ఎస్ నైజమని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఎంత ఉప్పు తింటే అంత దూప అన్నట్టుగా.. గత ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులకు ఇప్పటికే రూ. 54 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలిచ్చి మోసం చేసిందని సీతక్క గుర్తు చేసారు. దళితున్ని సీఎం చేయలేదు...దళితులకు మూడెకరలా భూమి పంపిణి చేయకుండా..సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ తెలంగాణ మీద విషం చిమ్ముతోందన్నారు. అసత్య ప్రచారం చేసే విపక్షం ఉండటం తెలంగాణ దౌర్భాగ్యమన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ టిల్లుగా వ్యవహరిస్తున్నారని, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు పెడుతూ మాజీ మంత్రి హరీష్ రావు గౌరవం పొగొట్టుకుంటున్నారని సీతక్క ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ హయాంలో తాలు, తరుగు పేరుతో రైతులను నిండా ముంచిన మిల్లర్ల పట్ల తాము కఠినంగా వ్యవహరిస్తుంటే...మిల్లర్లతో కుమ్మక్కైన బీఆర్ఎస్ రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తుందని సీతక్క మండి పడ్డారు. ధర్నా చౌక్ లు ఎత్తేసిన బీఆర్ఎస్ పెద్దలు ధర్నాలకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం, మంత్రులు సచివాలయానికి రాలేదని..ఏనాడు ప్రజలకు అందుబాటులో లేరని సీతక్క గుర్తు చేసారు. కానీ తాము మాత్రం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాట్లు తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని, లౌకిక వాదాన్ని గెలిపించేందుకు ఇతర రాష్ట్రాల్లో తాము ప్రచారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో రాజకీయ పర్యటనలు చేస్తే..తాము రాజ్యంగ పరీరక్షణ కోసం, కుల గణన కోసం పనిచేసే శక్తుల విజయాన్ని కాంక్షించి సొంత ఖర్చులతో తాము పర్యటిస్తున్నామన్నారు. మేమేంతో మాకంత అన్న నినాదాన్నినిజం చేసేందుకు సామాజిక విప్లకారుడిలా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా తమ ప్రచారం కొనసాగుతుందన్నారు.

## రూ.43,402 కోట్లతో ఏపీ వ్యవసాయ బడ్జెట్

అమరావతి నవంబర్ 11: ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో ప్రవేశపెట్టిన అనంతరం అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.43,402 కోట్లతో ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు.సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రానికి వ్యవసాయం వెన్నెముకలాంటిదని తెలిపారు. 62 శాతం జనాభా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. కానీ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. రైతు అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆధునిక పనిముట్లు, రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పారు. వడ్డీ లేని రుణాలు, భూసార పరీక్షలకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తామని ప్రకటించారు.వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులు:

అన్నదాత సుఖీభవ రూ.4500 కోట్లు
రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు
భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు
విత్తనాల పంపిణీ రూ.240కోట్లు
ఎరువుల సరఫరా రూ.40 కోట్లు
పొలం పిలుస్తోంది రూ. 11.31కోట్లు
ప్రకృతి వ్యవసాయం రూ.422.96కోట్లు
డిజిటల్ వ్యవసాయం రూ.44.77కోట్లు
వ్యవసాయ యాంత్రీకరణ %-% రూ.187.68కోట్లు
వడ్డీ లేని రుణాలకు రూ.628కోట్లు
రైతు సేవా కేంద్రాలకు రూ.26.92 కోట్లు
ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్ రూ.44.03 కోట్లు
పంటల బీమా రూ.1023కోట్లు
వ్యవసాయ శాఖ రూ.8564.37కోట్లు
ఉద్యాన శాఖ రూ.3469.47 కోట్లు
పట్టు పరిశ్రమ రూ.108.4429కోట్లు
వ్యవసాయ మార్కెటింగ్ రూ.314.80 కోట్లు
సహకార శాఖ రూ.308.26 కోట్లు
ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం రూ.507.038 కోట్లు
ఉద్యాన విశ్వవిద్యాలయం రూ.102.227 కోట్లు
శ్రీ వేంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం రూ.171.72 కోట్లుమత్స్య విశ్వవిద్యాలయం రూ.38కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1095.71 కోట్లు
మత్స్య రంగ అభివృద్ధిరూ.521.34 కోట్లు
ఉచిత వ్యవసాయ విద్యుత్రూ.7241.30 కోట్లు
ఉపాధి హామీ అనుసంధానం రూ.5150కోట్లు
ఎన్టీఆర్ జలసిరి రూ.50 కోట్లునీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ రూ.14,637 కోట్లు

## మహారాష్ట్ర కాంగ్రెస్ లో 28 మంది పై రెబల్స్ పై సస్పెండ్ వేటు..

ముంబై నవంబర్ 11: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు 'పార్టీ వ్యతిరేక' కార్యకలాపాలకు పాల్పడిన రెబల్స్ పై కాంగ్రెస్ వేటు వేసింది. 28 మంది తిరుగుబాటు అభ్యర్థులను ఆరేళ్లపాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఎన్నికల్లో 22 అసెంబ్లీ నియోజకవర్గాలల్లో సీటు ఆశించారు కొంతమంది నాయకులు. అయితే వారికి టికెట్ దక్కకపోవడంతో ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి అధికారిక అభ్యర్థులపై పోటీకి సిద్ధమయ్యారు. ఇండిపెండెంట్



గా బరిలోకి దిగుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం ఆ నేతలను సస్పెండ్ చేసింది.ఏఐసీసీ ఇన్‌చార్జి రమేష్ చెన్నితాల ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. %వీఏ% అధికారిక అభ్యర్థులపై తిరుగుబాటుదారులు ఎవరైనా పోటీ చేస్తే ఆరేళ్లపాటు సస్పెన్షన్‌కు గురవుతామని గతంలో చెన్నితాల హెచ్చరించారు. సస్పెండ్ అయిన వారిలో రామ్‌టెక్ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి రాజేంద్ర ములక్, కటోల్ నుండి యాజ్ఞవల్క్ జిచ్కర్, కస్బా నుండి కమల్ వ్యావరే, కోప్రి పచ్చుడి నుండి మనోజ్ షిండే, పార్వతి నుండి ఆబా బగుల్ వంటి ప్రముఖ నేతలు సస్పెండ్ అయ్యారు

# సంపాదకీయం

## ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం!

ఈ రోజుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలలో విద్య, వైద్య ఖర్చులు భరించటం దుర్లభంగా మారింది. పిల్లల ప్రాథమిక విద్యను అందించటమే లగ్జరీగా మారింది. అధిక ఫీజులను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత దశాబ్ద కాలంగా వైఫల్యం చెందాయి. నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయిన ఈ వర్గాలకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ ప్రకటన బీడు భూముల్లో తొలకరివానలా ఈ శుభవార్త ఆనందాన్ని పంచింది. విద్యార్థులకు ఉన్నత చదువులకై ఆర్థికంగా సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యంగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు విద్యా లోన్లు ఇచ్చేందుకు ప్రధానమంత్రి (పీఎం)- విద్యాలక్ష్మి స్కీమ్‌ను తెచ్చింది. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024-25 నుంచి 2030-31 వరకు మొత్తం రూ.3,600 కోట్లతో ఈ స్కీమ్‌ను అమలు చేసేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మొత్తాన్ని 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను వర్కింగ్ క్యాపిటల్ కింద ఇవ్వనుంది. పీఎం- విద్యాలక్ష్మి స్కీమ్ కింద దేశంలోని క్వాలిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ (క్యూహె.ఈఐ)లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ గ్యారంటీ ద్వారా లోన్ లభిస్తుంది. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ద్వారా ప్రకటించే టాప్ 860 క్యూహెచ్ఈఐలలో అడ్మిషన్లు పొందే స్టూడెంట్లు ఈ పథకాన్ని పొందడానికి అర్హులు.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థలతో పాటు... ప్రైవేట్ విద్యాసంస్థలూ ఉంటాయి. ఈ పథకం కింద రూ.7.5 లక్షల వరకు విద్యార్థులకు రుణం ఇస్తారు. ఇందులో 75 శాతం రుణానికి బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. దీనికి అదనంగా ఒకవేళ స్టూడెంట్ ఫ్యామిలీ ఇన్ కమ్ రూ.8 లక్షల కంటే తక్కువ ఉండి, ఏ ప్రభుత్వ పథకం స్కాలర్ షిప్ గానీ పొంది ఉండకపోతే.. రూ.10 లక్షల వరకు లోన్ ఇవ్వడంతో పాటు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తారు. ప్రతి ఏటా లక్ష మంది స్టూడెంట్లకు వడ్డీ రాయితీ ఇస్తారు. ఇందులో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరి టెక్నికల్, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుంది. సెంట్రల్ హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పీఎం-విద్యాలక్ష్మి పోర్టల్ తీసుకొస్తారు. అందులో ఈ లోన్ అవసరమైన స్టూడెంట్లు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం త్వరలో అమల్లోకి వస్తే... ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలలోని మెరిట్ కలిగిన పిల్లలకు వరప్రదాయినిగా ఉంటుందని అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# న్యూమోనియా పట్ల అవగాహన అవసరం

ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ రోజు ప్రధానంగా ప్రజలకు న్యూమోనియా అనే తీవ్రమైన వ్యాధి గురించి అవగాహన పెంచడం, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం, దీని నిరోధానికి, చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా జరుపు కుంటారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%), యూనిసెఫ్, గ్లోబల్ కోలిషన్ అగైన్స్ట్ చైల్డ్ న్యూమోనియా వంటి అనేక అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తాయి. ఈ దినోత్సవం వల్ల ప్రజలు న్యూమోనియాను తీవ్రమైన వ్యాధిగా గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహిస్తారు. న్యూమోనియా ఒక తీవ్రమైన శ్వాసకోశ రుగ్మత. ఇది వైరస్, బ్యాక్టీరియా లేదా ఫంగస్ వంటి సూక్ష్మక్రిముల ద్వారా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల లోని వాయు కుహరాలను (అల్వియోలి) ద్రవంతో నింపడం వల్ల శరీరానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది, దీని ప్రభావం తీవ్రమై ప్రాణాంతకంగా మారవచ్చు. న్యూమోనియా ప్రపంచ వ్యాప్తంగా అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేయగలదు, అయితే ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు అణు రోగులు ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారు. న్యూమోనియాతో ప్రతి సంవత్సరం లక్షల మంది చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చిన్నారుల్లో మరణాలకు న్యూమోనియా ప్రధాన కారణంగా మారింది. పేదరికం, తక్కువ రోగ నిరోధక శక్తి మరియు ఆరోగ్య సేవలు సరిగ్గా అందుబాటులో లేకపోవడం ఈ వ్యాధి వ్యాప్తిని మరింతగా



పెంచుతాయి. న్యూమోనియాను పలు లక్షణాల ద్వారా గుర్తించ వచ్చు. ఉబ్బసం – ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, దగ్గు – కొన్నిసార్లు ముక్కులో లేదా నోటిలో నుండి మాడిన లేదా చిక్కటి ద్రవం రావడం. అధిక జ్వరం – శరీర ఉష్ణోగ్రత పెరగడం, శరీరంలో వాపు – ముఖ్యంగా ముఖం లేదా చేతులు, కాళ్లలో వాపు ఏర్పడటం, అలసట – శరీరం నిస్సత్తువగా అనిపించడం. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాంఛనీయంగా వైద్యుని సలహా తీసుకోవడం అవసరం. ముఖ్యంగా చిన్నారుల, వృద్ధుల విషయంలో వెంటనే వైద్య సలహా పొందడం కీలకం.

న్యూమోనియాను నివారించేందుకు పలు చర్యలు తీసుకోవచ్చు. టీకాలు – న్యూమోనియాను నిరోధించేందుకు బహుళరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో %ూజు౦% (న్యూమోకాకల్ కన్జ్యూగేట్ వ్యాక్సిన్), %ఎఅఎ% వ్యాక్సిన్ వంటి టీకాలు ముఖ్యమైనవి. పిల్లలకు, వృద్ధులకు ఈ టీకాలు తప్పనిసరిగా అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు. స్వచ్ఛత పాటించడం – మంచి పరిశుభ్రత పాటించడం ద్వారా న్యూమోనియాను నిరోధించవచ్చు. చేతులు కడుక్కోవడం, తక్కువగా రక్షణ కలిగిన స్థలాల్లో బయటకు వెళ్ళకపోవడం వంటి చర్యలు తీసుకోవాలి. సక్రమమైన పోషకాహారం – శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది, ఇది శరీరానికి న్యూమోనియాను ఎదుర్కోవడంలో తోడ్పడుతుంది. మందులు – వ్యాధి తీవ్రతను బట్టి డాక్టర్ సూచించిన యాంటీబయాటిక్స్ లేదా యాంటీ వైరల్ మందులను వాడటం అవసరం. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ఉద్దేశ్యం ప్రజలకు ఈ వ్యాధి తీవ్రత, నిరోధకత మరియు చికిత్సా మార్గాలపై అవగాహన కల్పించడం. ఈ సందర్భంగా వివిధ శిక్షణా కార్యక్రమాలు, టీకాల పై అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలలో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెంచడం జరిగింది. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం సందర్భంగా, న్యూమోనియాను వ్యాపించకుండా నిరోధించడానికి మన సమాజం, ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు కలిసి పని చేయడం అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ న్యూమోనియా గురించిన పూర్తి అవగాహన కలిగి ఉండి ఈ వ్యాధిని ముందుగా నిరోధించేందుకు, చికిత్సా పద్ధతులు పొందేందుకు శ్రద్ధ తీసుకోవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# మానవాళికి రక్షణ గొడుగు దయాగుణమే !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మానవీయ గుణాల్లో దయ, కరుణ, క్షమాగుణం లాంటివి అతి ప్రధానమైనవి. దయ చూపడం ఓ సుగుణం అని అర్థం చేసుకోవాలి. దయను పంచడం ఓ అలవాటు కావాలి. దయకలిగిన వారిలో దైవత్వం ఉట్టిపడుతుంది. దయాగుణం కలిగిన మానవ సమాజం ప్రశాంత వాతావరణంలో సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. దయ పంచని వారు కఠినాత్ములుగా పరిగణించబడతారు. ఇలాంటి అతి ముఖ్యమైన మానవీయ దయాగుణం ప్రాధాన్యాన్ని ప్రపంచ మానవాళికి గుర్తు చేయడానికి, దాని శక్తిని అవగాహన పర్చడానికి 1998 నుంచి ప్రతి ఏట 13 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ దయ దినోత్సవం(వరల్డ్ కైండ్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. మన దైనందిన జీవితాల్లో దయాగుణానికి పెద్ద పీట వేయబడింది. సున్నిత మనస్కుల్లో దయాగుణం ఒక శాశ్వత సుందర ఆభరణంగా నిలుస్తుందని ప్రజలకు తెలియపర్చడం, సహానుభూతిని అలవాటు చేసుకోవడం, అర్థవంతంగా జీవితాన్ని గడపడం, సమన్వయ భావనలతో ఇరుగుపొరుగుకు చేయూతనివ్వడం లాంటివి దయామయులకు మాత్రమే సాధ్యమవుతాయి.

**దయామయులు ఆదర్శవంతులు:**

దయగల వ్యక్తులు ఉదారంగా, ప్రేమగా, సదుద్దేశ్యంతో ఉంటారు. అసంకల్పితంగా పరులకు సహాయం చేయడం, నిస్వార్థంగా అవసరార్థులకు సేవలు అందించడం, సత్కార్యాలకు పూనుకోవడం లాంటి సద్గుణాలు దయామయుడిలో కనిపిస్తాయి. దయగల వ్యక్తులు ఇతరుల జీవితాల్లో నవ్వుల వెలుగులను చూడడానికి ఉత్సాహపడతారు. దయగల మహానుభావులు సమాజంలో ఆదర్శవంతులుగా లేదా రోల్ మోడల్‌గా నిలబడతారు. దయామయులు చరిత్రలో చెరగని ముద్రను వేస్తారు. దయగల వ్యక్తుల్లో నైతికత, నీతి, నిజాయితీ, సేవాతత్పరత, నిబద్ధత, ప్రేమాభిమానాలు, విలువలతో కూడిన జీవన విధానాలు విధిగా కనిపిస్తాయి. దయగల వారు చీమకు కూడా హానిని తలపెట్టరు. "సకల జీవుల సేవయే మాధవ సేవ" అని పూర్తిగా నమ్ముతారు.


**బాల్యం నుంచే దయాగుణాన్ని నేర్పించాలి:**

దయగల వ్యక్తులు ఇతరులకు స్వచ్ఛందంగా సహాయం చేయగల మహత్తర శక్తి ఉంటుంది. దాతృత్వం, సహృదయత, విచక్షణ, మానవీయత, సహానుభూతి గుణాలు కలిగిన వ్యక్తులను దయామయుడిగా పరిగణిస్తారు. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్నట్లు చిన్నతనం నుంచే పిల్లల్లో దయాగుణాన్ని బోధించడం తల్లితండ్రుల బాధ్యతగా గుర్తించాలి. దయలేని ప్రపంచం నరకప్రాయమని అర్థం చేయించాలి. ప్రపంచ దయ దినోత్సవం వేదికగా దయా గుణాన్ని పిల్లల్లో అలవాటు చేయడం, బడి పిల్లల చేత ఇతరులకు సేవ అందించడాన్ని అలవాటు చేయడం, చిన్నారుల చేతుల మీదుగా పేదలకు సహాయం చేయించడం, వారి పుట్టిన రోజులను పేదల పిల్లల మధ్య జరుపుకోవడం, దయ గుణం ప్రాధాన్యాన్ని వివరించడం, దానధర్మాలు చేయడం, నిస్సహాయులకు చేయూత అందించడం, దయగల వ్యక్తులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. దయ వర్ధిల్లే ప్రపంచం స్వర్గతుల్యం. దయలేని మనిషిలో రాక్షసత్వం బయట పడుతుంది. దయాగుణంతో ప్రజల మనసులను గెలవవచ్చు. దయను ప్రదర్శించడానికి ప్రత్యేక సందర్భాలంటూ కొన్నే ఉన్నప్పటికీ, అనుక్షణం దయను చూపడం ఓ మంచి అలవాటుగా మారాలి. అనాథాశ్రమ వాసులకు సహాయం చేయడం, అవసరార్థులకు తగు చేయూతనివ్వడం మన కనీస కర్తవ్యంగా భావించి దయాగుణాన్ని నరనరాల్లో నింపుకుందాం, దయ అనే వృక్షం నీడన జీవించడం అలవాటు చేసుకుందాం.

# స్వార్థమే పరమార్థం...

## కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. "రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కుంటారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయ నడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవరాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుక రించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్ లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టి ల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలక రించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీ యులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా 57 వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు.



# వరదాయిని ఉత్థాన ఏకాదశి

కార్తీకశుద్ధ ఏకాదశికే ఉత్థాన ఏకాదశి, భోధన ఏకాదశి, దేవ ప్రబోధిని ఏకాదశి అని పేర్లు. ఆషాడ శుద్ధ ఏకాదశి, అంటే తొలి ఏకాదశి రోజున శయనించిన శ్రీమహావిష్ణువు ఈ ఏకాదశి రోజునే యోగనిద్ర నుండి మేల్కొనే రోజు కాబట్టి ఇది ఉత్థాన ఏకాదశిగా అయ్యింది. దీనినే హరి-భోధిని ఏకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి నాడు ప్రారంభమైన చాతుర్మాస్యవ్రతం ఈ ఏకాదశితో ముగుస్తుంది. మహాభారత యుద్ధంలో బీష్ముడు ఈ ఏకాదశినాడే అస్త్ర సన్యాసం చేసి, అంపశయ్య మీద శయనించాడు. యజ్ఞవల్క్య మహర్షి ఈరోజునే జన్మించారు. ఈ రోజున ఉపవాసం ఉండి, విష్ణువును పూజించి, రాత్రి అంతా జాగరణ చేసి, మరునాడు ద్వాదశి ఘడియలు ఉండగానే విష్ణుపూజ చేసి, పారణ చేసి (భోజనం చేసి) వ్రతాన్ని ముగించాలి. ఈ ఏకాదశి మహత్యాన్ని గురించి బ్రహ్మదేవునికి నారద మహర్షికి మధ్య జరిగిన సంభాషణ స్కందపురాణంలో కనిపిస్తుంది. ఉత్థాన ఏకాదశి పాపాలను హరిస్తుంది. 1000 అశ్వమేధ యాగాలు, 100 రాజసూయ యాగాలు చేసిన పుణ్యం లభిస్తుంది. కొండంత పత్తిని ఒక చిన్న నిప్పు రవ్వ ఎలా కాల్చి బూడిద చేస్తుందో అలా ఒక జీవుడు, తన వేల జన్మలలో చేసిన పాపాలను కాల్చి వేస్తుంది ఈనాటి ఏకాదశి ఉపవాస వ్రతం. ఈ రోజు చిన్న మంచిపని (పుణ్య కార్యం) చేసినా, అది మేరు పర్వతానికి సమానమైన పుణ్య ఫలితం ఇస్తుంది. ఈ ఏకాదశి వ్రతం చేసినవారికి సాధించ లేనివి ఏమి ఉండవు. ఈ రోజు ఉపవాసం ఉన్నవారికి ధాన్యం, సంపదలు, ఉన్నతస్థానం కలగడంతో పాటు పాపాపరిహారం జరుగుతుంది. పుణ్యక్షేత్ర దర్శనాలు, యజ్ఞ యాగాలు, వేదం చదవడం వల్ల కలిగిన పుణ్యానికి కోటిరెట్ల పుణ్యం ఒక్కసారైనా, ఈ ఏకాదశి ఉపవాస వ్రతం చేసినవారికి లభిస్తుంది'' అని బ్రహ్మదేవుడు నారదునికి వివరించినట్లు పురాణ కథనం.



ఈ వ్రతంలో ఒకరికి చేసే అన్నదానం వలన సూర్య గ్రహణ సమయంలో పవిత్ర గంగాతీరాన కోటిమందికి అన్నదానం చేసినంత ఫలితం లబిస్తుంది. వస్త్రదానం చేయడం వలన, పండ్లు, దక్షిణతో కూడిన తాంబూలాన్ని పండితులకు ఇవ్వడం వలన ఈ లోకంలోనే గాక మరణానంతరం పరలోకంలో కూడా సర్వసుఖాలు లభిస్తాయి. ఈ రోజున బ్రహ్మాది దేవతలు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, మహర్షులు, సిద్ధులు, యోగులు అందరూ విష్ణులోకం చేరి కీర్తనలతోనూ, భజనలతోనూ, హారతులతోనూ శ్రీమహావిష్ణువును నిద్రలేపుతారు. అందువల్ల ఉత్థాన ఏకాదశి రోజున ఎవరు శ్రీ మహావిష్ణువుకు హారతి ఇస్తారో వారికి అపమృత్యు దోషం తొలగి పోతుందని ధార్మిక గ్రంథాలు చెప్తున్నాయి. విష్ణుమూర్తికి హారతి ఇవ్వడం సాంప్రదాయం. ఏవైనా కారణాల వల్ల హారతి ఇవ్వడం కూడా కుదరక పోతే దేవాలయానికి వెళ్ళి. అక్కడ స్వామికి ఇచ్చే హారతిని కన్నులారా తిలకించి, వీలైతే స్వామికి హారతి కర్పూరం సమర్పించాలి. అపమృత్యు దోషం పరిహారం జరుగుతుంది. స్వామి అనుగ్రహం కలుగుతుంది.

# ఫినో బ్యాంక్ సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభం

- సేవింగ్స్ ను పెంచడమే లక్ష్యం
- డెబిట్ కార్డ్‌పై రూ. 2 లక్షల వరకు బీమా, నెలవారీ వడ్డీ కూడా..
- ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా




హైదరాబాద్, నవంబర్ 11, 2024: ఖాతాదారులతో పొదుపు (సేవింగ్) చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. బేగంపేటలో గల ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలో ఉన్న బ్యాంకు శాఖలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ప్రక్రియను సులువుగా, సరళంగా, సౌకర్యవంతంగా మార్చామన్నారు. ఇప్పుడు ఖాతాదారులు తమ సేవింగ్స్ ను ఆదా చేయడంపై దృష్టి పెట్టామన్నారు. ఖాతాదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో భాగంగా అనేక ప్రయోజనాలు అందించేందుకు ఈ అకౌంట్ ప్రారంభించామని తెలిపారు. తెలంగాణలో ఫినో బ్యాంక్ 30000 మర్చంట్ పాయింట్‌లలో దేనిలోనైనా గుల్లక్ ఖాతా తెరవవచ్చన్నారు. రూ. వెయ్యి కనిష్ట ఖాతా బ్యాలెన్స్‌తో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి ఛార్జీలు లేకుండా నగదు డిపాజిట్లు చేయవచ్చన్నారు. మెట్రోయేతర ప్రదేశాలలో ఏడు ఉచిత ఏటీఎం లావాదేవీలను పొందవచ్చని తెలిపారు. రూపే డెబిట్ కార్డ్‌పై ఆఫర్లను ఆస్వాదించవచ్చన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఇందులో భాగంగా ఖాతాదారులు నెలలో కనీసం రూ.500 విలువైన ఐదు యూపీఐ లావాదేవీలు ఫినోపే మొబైల్ యాప్ ద్వారా చేయడం గానీ, ఫినో భాగస్వామ్య బ్యాంకు ద్వారా కనీసం రూ.5000 ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం గానీ, ఖాతాలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకం క్రెడిట్ కావడం గానీ ఉండాలన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటి ఉన్నా ఖాతాలో రూ.వెయ్యి కన్నా తక్కువ బ్యాలెన్స్ ఉన్నా కనీస బ్యాలెన్స్ రుసుములు ఉండవన్నారు. గుల్లక్ (పిగ్గీ బ్యాంక్) ప్రాముఖ్యత కలదన్నారు. ఎందుకంటే, ఎక్కువ మంది తమ బ్యాంకు ఖాతాల్లో ఉన్న అమౌంట్ ను మొత్తం లేదా ఎక్కువ మొత్తాన్ని ఉపసంహరించుకుంటున్నారని తెలిపారు. ఇలా చేయడం ద్వారా సేవింగ్, పెట్టుబడి అవకాశం కోల్పోతున్నారని చెప్పారు. అత్యవసర అవసరాలకు ఎక్కువ డబ్బులు కూడబెట్టే లక్ష్యంతో ఉండాలన్నారు. రుణాల అవసరాన్ని నివారించడానికి గుల్లక్‌తో ఖాతాదారులను ముందుగా పొదుపు మైండ్‌సెట్‌ను అభివృద్ధి చేయడానికి సాయం చేస్తున్నామని చెప్పారు. భద్రత, వృద్ధిపై దృష్టి సారించడం మా లక్ష్యమన్నారు. అధిక డిపాజిట్లు ఖాతాదారులకు ఏటా 7.75 శాతం వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను సంపాదించడానికి అవకాశం ఇస్తుందన్నారు. ఖాతాలో కనీసం రూ. వెయ్యి బ్యాలెన్స్ ఉంచినట్లయితే, ఖాతాదారులు వెంటనే 'హాథో హాథ్' డెబిట్ కార్డు పొందవచ్చన్నారు. ఈ కార్డు ద్వారా రూ. 2 లక్షల బీమా కవరేజ్‌తో పాటు నెలవారీ వడ్డీ చెల్లింపులు, ఇంకా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఫినో బ్యాంక్ 'గుల్లక్' సేవింగ్స్ అకౌంట్ ద్వారా ఎక్కువ మొత్తంలో నిల్వలు ఉంచగల సామర్థ్యం కలిగిన ఖాతాదారులను లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ముఖ్యంగా యువ వృత్తి నిపుణులు, చిన్న వ్యాపారులు, పనిచేసే మహిళలు, స్వయం ఉపాధి కలిగిన వారు ఈ అకౌంట్‌కి అనుకూలంగా ఉంటారన్నారు. గుల్లక్ ద్వారా రెండు లక్షల కంటే ఎక్కువ మొత్తంలో పొదుపులను నిల్వ చేయవచ్చన్నారు. తద్వారా రెండు లక్షలకు మించి ఉన్న మొత్తాన్ని అధిక వడ్డీ రేటును అందించే భాగస్వామ్య బ్యాంకు స్వీప్ అకౌంట్‌లో జమ చేయబడుతుందని తెలిపారు. గుల్లక్ ద్వారా పొరుగున ఉన్న బ్యాంకింగ్ సేవలతో ఖాతాదారులతో సాన్నిహిత్యాన్ని పెంచడం, ఆర్థిక శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇక్కడ ఏ బ్యాంకు ఖాతాదారుడు అయినా లావాదేవీలు చేయవచ్చన్నారు. డిపాజిట్లు, విత్‌డ్రాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ చేయవచ్చని తెలిపారు. లైఫ్, హెల్త్, వాహన బీమా, రిఫరల్ రుణాలు, యుటిలిటీ బిల్లులు వంటి థర్డ్ పార్టీ ఉత్పత్తులను యాక్సెస్ చేయవచ్చని చెప్పారు.

# క్రీడలు మానసికల్లాసాన్ని కలిగిస్తాయి

అట్టహాసంగా జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం
వివిధ జిల్లాల నుంచి వచ్చిన గురుకుల విద్యార్థులు
13 గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు






లింగాల ,నవంబర్11(వుదయం ప్రతినిధి): లింగాల మండల కేంద్రంలోని గురుకుల కళాశాల మైదానంలో సోమవారం పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ జ్యోతులను వెలిగించి వాలీబాల్ కబడ్డీ కోకో అథ్లెటిక్స్ తదితర పోటీలను ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ క్రీడలు నేటి నుంచి 14వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ క్రీడల్లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు 11 0 5 పాల్గొన్నారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ పాటు క్రీడల్లో కూడా హుషారుగా పాల్గొని ఆడితే వారికి శరీర దృఢత్వాన్ని ,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. క్రీడల్లో మంచిగా ఆడి జిల్లా రాష్ట్రస్థాయిగా పేరును తీసుకొచ్చినప్పుడే,కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల కలను సహకారం చేసిన వారు అవుతారని అన్నారు. క్రీడల్లో పాల్గొన్న తర్వాత గెలుపు ఓటమి సహజము అని అన్నారు. ఓడిపోయామని నిరుత్సాహపడకుండా మళ్ళీ క్రీలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి శాఖ ఆడినప్పుడే ప్రథమ స్థానంలో ముందుకు వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



నడికూడ, నవంబరు 11 (వుదయం ప్రతినిధి) పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నడి కూడ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుం ది. కుటుంబ సభ్యులు పోలీసులు వివరాల ప్రకారం పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. భార్య రామ, కూతరు లావణ్య, కుమారుడు రాజేందర్ ఉన్నారు. కూతురి వివాహం గత ఐదేళ్ల క్రితం జరగగా, పెళ్లి కోసం ఆరు లక్షల వరకు అప్పుచేశారు. కానీ అప్పు తీరకపోయేసరికి మనస్తాపానికి గురై ఆదివారం ఉదయం వ్యవసా య భూమి వద్ద పురుగుల మందు తాగి ప్రాణం తీసుకున్నాడు. సమాచా రం అందుకున్న పరకాల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. కాగా, తన భర్త మృతిపై ఎవరిపైన అనుమానం లేదని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు.

# సర్వే పేరుతో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దు

- ఎస్సై ఏ నాగరాజు యాదవ్

నాగర్ కర్నూల్ నవంబర్ 11 , ప్రజా క్రాంతి బ్యూరో




లింగాల ,నవంబర్11(వుదయం ప్రతినిధి): సర్వే పేరుతో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దు అని లింగాల మండలము ఎస్సై నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే పేరుతో మొబైల్స్ కి,మెయిల్స్ కి లింకులు పంపి ఖాతాలో డబ్బులు కాళీ చేస్తారని సర్వే పేరుతో ఎలాంటి లింకులు వచ్చినా తెరవద్దని, వచ్చిన ఓటీపీ వివరాలు చెప్పొద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో సరికొత్తగా సైబర్ నేరాలకు కేటుగాళ్లు తెర లేపే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను సైబర్ నేరగాళ్లు తమకు అనుగుణంగా మలుచుకునే అవకాశం ఉండడంతో లింగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కోరారు.

# లతను చిత్రహింసలు పెట్టి చంపిన దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ డిమాండ్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11( వుదయం ):చిత్రహింసలు పెట్టి గొంతు నులిమి చంపి బాత్రూమ్ లో ఉరివేసుకుని చనిపోయినట్టు చిత్రికరించిన చందా లత దారుణ హత్యకు కారణమైన చందా నాగరాజును, అత్త చందా సత్తవ్వను, మామ చందా వెంకటి లను కఠినంగా శిక్షించాలని ఐధ్వాజగిత్యాల జిల్లా. ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ డిమాండ్ చేశారు. జగ్ధల్ పూర్ జైల్లో ఖైదీగా ఉన్న జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పొగుల రాజేశం కూతురు చందా లత ను నిర్మల్ జిల్లా ధస్తురాబాద్ మండలం రేవోజిపేటలో గత 5 రోజుల క్రితం అత్తింటి వారు చిత్రహింసలు పెట్టి చంపారని ఆరోపించారు. ఈ దారుణ హత్య పట్ల అనేక అనుమాలను వ్యక్తమవుతున్నాయని , విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. సోమవారం జగిత్యాలలో పద్మ విలేకరులతో మాట్లాడుతూ రోజు రోజుకీ వరకట్న వేధింపులకు బలివుతున్న మహిళలకు చట్ట బద్ధమైన భద్రత లేదని దాంతో మహిళలు వివిధ రూపాల్లో వివక్ష,హింసకు, వేధింపులకు గురి అవుతున్నారని విమర్శించారు. మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలనీ పద్మ డిమాండ్ చేశారు.

# సోరియాసిస్ సమస్యకు 'సోకేర్'తో ఉపశమనం

- పర్పుల్ కార్న్ నుంచి అంతోసయానిన్ తీస్తున్న మొదటి భారతీయ కంపెనీ

హైదరాబాద్, నవంబర్ 11, 2024: సోరియాసిస్ చికిత్సకు అద్భుతంగా పని చేసే 'సోకేర్' ఆయిల్‌ను బేగంపేటలోని ది ప్లాజాలో పర్పుల్ లైఫ్ సైన్సెస్ శనివారం విడుదల చేసింది. ఈ సందర్భంగా పర్పుల్ లైఫ్ సైన్సెస్ ఆర్%డ%డీ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ సోరియాసిస్ తో బాధపడే వారికి ఈ ఆయిల్ అద్భుతంగా పని చేస్తుందన్నారు. ప్రకృతి ద్వారా లభ్యమయ్యే వాటితో మనిషికి వచ్చే వ్యాధులను నయం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశోధన ఆధారిత సంస్థ పర్పుల్ లైఫ్ సైన్సెస్ పరిచయం చేస్తున్న మొదటి ఉత్పత్తి ఇదన్నారు. ఇది యాక్టివ్ హెర్బల్ ఎక్స్ట్రాక్ట్, హ్యూమెక్టెంట్ కలయిక అన్నారు. సోరియాసిస్ లక్షణాలను సమర్థవంతంగా తగ్గిస్తుందన్నారు. ఎర్రటి చారలు, డ్రై స్కిన్, క్రాకడ్ స్కిన్, దురద, మంటలా ఉన్న ఈ ఆయిల్ తో ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ ఉత్పత్తిలో అంతోసయానిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సహా బకుచియోల్, ప్సోరాలిడిన్, ప్సోరాలెన్ వంటి పదార్థాలు ఉన్నాయన్నారు. అంతోసయానిన్ ఆక్సిడేషన్ విరోధక, ఇన్ఫ్లమేషన్ నిరోధక గుణాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని తెలిపారు. సోరియాసిస్ లక్షణాలను తగ్గించడంలో దోహదపడుతుందని చెప్పారు. పర్పుల్ కార్న్ ని వాణిజ్య పద్ధతిలో సాగు చేస్తున్న ఒకే ఒక్క భారతీయ కంపెనీ పర్పుల్ లైఫ్ సైన్సెస్ అన్నారు. దీని నుంచి ఆంథోసైనిన్ సేకరిస్తున్నామని చెప్పారు. సోకేర్ ఎటువంటి దుష్ప్రభావాలు లేని ఆయిల్ అన్నారు. ఎందుకంటే, ఇందులో సింథటిక్ పదార్థాలు లేవన్నారు. ఇది సోరియాసిస్ కు ప్రభావవంతంగా పని చేస్తుందన్నారు. సోకేర్ తో సైన్స్ కచ్చితత్వంతో ప్రకృతి శక్తిని అందజేస్తున్నామని తెలిపారు. ఇది రాజీ లేకుండా ఉపశమనాన్ని అందిస్తుందన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. పర్పుల్ లైఫ్ సైన్సెస్ అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే ఉత్పత్తులపై పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పర్పుల్ లైఫ్ సైన్సెస్ ఫైనాన్స్, ఆపరేషన్స్ డైరెక్టర్ కే మణికంఠ రెడ్డి మాట్లాడుతూ సోకేర్ ద్వారా సహజ ఆరోగ్యాన్ని పునర్నిర్వచించడానికి శక్తివంతమైన, శాస్త్రీయ ఆధారిత ఉపశమనాన్ని అందించనున్నామని తెలిపారు. ఇందులో ఎటువంటి దుష్ప్రభావాలు లేవన్నారు. దీర్ఘకాల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభావవంతమైన సహజ పరిష్కారాలను అందుబాటులోకి తేవడమే మా లక్ష్యమన్నారు. సంప్రదాయ వైద్యానికి సహజమైన, దుష్ప్రభావ రహిత ప్రత్యామ్నాయాలను అందించే లక్ష్యంతో ఉన్నామన్నారు. అధునాతన సూత్రీకరణ సాంకేతికతతో ప్రకృతిలో అత్యంత శక్తివంతమైన అణువులను కలపడం ద్వారా ఇతర దీర్ఘకాలిక పరిస్థితుల కోసం పర్పుల్ లైఫ్ సైన్సెస్ చురుగ్గా పని చేస్తుందన్నారు.

# ఫేక్ న్యూస్ పై అప్రమత్తంగా ఉండాలి.!

- గోపగాని సప్తగిరి, సీనియర్ జర్నలిస్ట్



హనుమకొండ, నవంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : ఫేక్ న్యూస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని సిడిఓఈ లో గల జర్నలిజం విభాగంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి "ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్" ( తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ ) అనే అంశంపై సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇస్తూ వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తి వేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ కి చెక్ పెట్టడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్ కి సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ని అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి,జర్నలిజం మొదటి,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంతోష లక్ష్మి నరసింహ స్వామి వేడుకలు

హనుమకొండ, నవంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : త్రివేదాద్రి శ్రీ సంతోష లక్ష్మి నరసింహస్వామి(స్వయంభూ) క్షేత్రము దోనెగుట్ట న్యూశాయంపేట హంటర్ రోడ్ హనుమకొండ వరంగల్ నందు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జై శ్రీమన్నారాయణ.. శుభ కార్తీక మాసంలో చిన్న దీపం వెలిగించినా కొండెక్కిన దీపంలో కొద్దిగా చమురు వేసినాచాలా విశేషమని చెప్పబడినది. అలాంటిది మన ఊరిలో స్వయంభూః క్షేత్రము,,,సర్వదేవతా నిలయమైన,,శ్రీ సంతోష లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో ఉత్కృష్టమైన ఏకాదశి ద్వాదశి కలసిన పర్వదినాన కోటి దీపోత్సవ కార్యక్రమం జరుపుకోబోతున్నాము.

# మద్నూర్ లో నిలిచిపోయిన సీసీఐ పత్తి కొనుగోలు..



కామారెడ్డి జిల్లా మద్నూర్ ,నవంబర్11(వుదయం ప్రతినిధి): రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా సిసిఐ నిబంధనలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలుదారులు సోమవారం పత్తి కొనుగోళ్ళను నిలిపివేయడంతో మద్నూర్ మార్కెట్ పరిధిలో సీసీఐ ఎల్ 01, ఎల్ 02, ఎల్ 03, మిల్లులకు కఠిన నిబంధనల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణా కాటన్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కాటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్తి వ్యాపారులు సిసిఐ కొనుగోలు ప్రైవేట్ కొనుగోళ్ళను నిరవధికంగా నిలిపివేశారు. దీనితో మద్నూర్ మార్కెట్ కు అమ్మటానికి వచ్చిన పత్తి వాహన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ కొనుగోలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా తెలంగాణ కాటన్ అసోసియేషన్ యూనియన్ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సఫలం కావడంతో, పత్తి కొనుగోలు మార్కెట్ పరిధిలో మధ్యాహ్నం ప్రారంభించారు. అటు కాటన్ అసోసియేషన్ పత్తి కొనుగోలుదారులు రాష్ట్ర ప్రభుత్వంతో తమ డిమాండ్లను సఫలం చేసుకోవడం ఇటు పత్తి కొనుగోలు నిలిపివేస్తూ మధ్యాహ్నం మళ్లీ కొనుగోలు ప్రారంభించడం పట్ల అమ్మటానికి వచ్చిన పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేశారు...

# గౌటీ ఫౌండేషన్ ఆర్థిక సహాయం




యాదాద్రి భువనగిరి/రాజపేట'నవంబర్ 11 వుదయం ప్రతినిధి: రాజపేట గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎండి జానీ కుటుంబానికి గౌటి ఫౌండేషన్ వారు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల జశ్వంత్ ఎండి ఉస్మాన్ .ఎండి కలీం. పూసరాజు. వరిమడ్ల కనకయ్య. గౌటి ప్రశాంత్ గౌటి కృష్ణ. పిసుక కిరణ్. దోమల ఆంజనేయులు. గౌటి భాస్కర్. గౌటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం గోకులపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.ఎమ్. సంతోష్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి అరిఫుద్దీన్ సారధ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే పై అవగాహన కల్పించారు. అలాగే పాన్ గుట్కా, డ్రగ్స్ నిర్మూలన, సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజలకు, మహిళలకు, పెద్దలకు, వృద్ధులకు తమ ఆట, పాట, మాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, కేశవులు, స్వామి, కవిత, హజ్రత్, కృష్ణ, భూపతి, రాహుల్ పాల్గొన్నారు.

# తుంగభద్ర నది తీరాన మొసలి కలకలం



అలంపూర్ నవంబర్ 11(వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం జిల్లెల పాడు గ్రామ సమీపంలో ఉన్న తుంగభద్ర నది ఒడ్డున సోమవారం ఉదయం మొసలి కలకలం రేపింది. జిల్లాల పాడు మేకల కాపరి శివ నాయుడు మేకలను అటుగా తీసుకుని వెళు తుండగా నది ఒడ్డున మొసలి కనిపించిందని తెలిపారు. తుంగభద్ర నది తీరాన ఓడ్డుపై ముసలి ఉన్నట్లు అధికారులకు సమాచారం అందించారు. అటువైపు వెళ్లవద్దని, మత్స్యకారులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మొసలిని పట్టుకుంటామని కాస్త జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజపేటలో భజన



యాదాద్రి భువనగిరి /రాజాపేట, నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో
శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్తన జరిగింది . ప్రసాద దాతలు నమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి కూతురు మేక సుప్రజా రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మేక వెంకటేశ్వర రెడ్డి, తల్లి మేక రాజమ్మ, భార్య సాయి కృపా రెడ్డి, పెద్దకొడుకు భరద్సింహారెడ్డి, రెండవ కొడుకు జయసింహారెడ్డి, మూడవ కుమారుడు సాయి షణ్ముఖ (నరసింహారెడ్డి), కొత్త జాల గ్రామ ఠాకూర్ ఉపేందర్ సింగ్,మోతిబాయ్, ఠాకూర్ ధర్మేందర్ సింగ్,లావణ్య,ఠాకూర్ ఆకాంక్ష,ఠాకూర్ హర్షద్ సింగ్, నాగేందర్ సింగ్ , సోనియా,రచిత్ సింగ్, శివాన్ష్ సింగ్జితేందర్ సింగ్, మౌనిక, విహనా ఠాకూర్ , రాజపేటకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి దంపతులు, కుమారులు, చల్లూరు గ్రామానికి చెందిన శేఖర్, భవాని దంపతులు చంద్రయ్య యాకమ్మ కుటుంబ సభ్యులు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## బ్రిలియంట్ లో ఘనంగా బాలల దినోత్సవం ఉత్సవాలు

**పాల్గొని ప్రారంభించిన సారపాక ఈవోమహేష్...**

**హోరా హోరీగా కొనసాగిన పోటి..**

**మానసిక సామర్థ్యాలను పాటలు వస్తాయి....**



. పినపాక నియోజకవర్గం,నవంబర్11(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బ్రిలియంట్ హై స్కూల్ నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .
బాలల దినోత్సవం పురస్కరించుకొని బ్రిలియంట్ స్కూల్ 20 సంవత్సరాలు అయిన సందర్భం గా ద్విదశాబ్ది ఉత్సవాల ను అంగరంగ వైభవంగా నాలుగు రోజులు పాటునిర్వహించ బోయే ఆటలపోటీలను సాంస్కృతిక కార్యక్రమాలను సారపాక గ్రామ పంచాయితీ ఈ.ఓ మహేష్ రిబ్బన్ కట్ తో ప్రారంభోత్సవం
చేశారు. తాను కూడా షటిల్ ఆడుతూ విద్యార్థులను ఉత్సాహా%శీ% తో ఉర్రూతలూగించారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయులు విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంతో కోలాహలంగా బాపూజీ, నేతాజీ,రవీంద్రనాథ్ ఠాగూర్ , టీముల విద్యార్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరా హోరీగా పోటీలు కొనసాగాయి. చెస్,కారమ్స్ ఖో ఖో, కబడ్డి, టెన్ని కాయిట్,షటిల్ వంటి పోటీలు, చదువుతో పాటు విద్యార్థ ల్లోమానసిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని ఈ ఓ మహేష్ విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్య క్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్: బి ఎన్ ఆర్, ఈఓ మహేశ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యను ప్రజల హక్కుగా మలిచిన ఆజాద్: కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్.

కోదాడ టౌన్ నవంబర్ 11(వుదయం ) ప్రభుత్వ విద్యను ప్రజల హక్కుగా మలిచింది భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ లో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు.దేశానికి స్వాతంత్ర్యం అనంతరం తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా సమైక్య భారతావానికి ఎనలేని కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు వారి



ఆశయాల సాధనకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జాకీర్ కార్యదర్శి అబ్దుల్ గఫార్,ఖాజా మియా, ఖన్నం సాహెబ్,జబ్బార్, ముక్తార్, శ్రీనివాస్ రెడ్డి,బడుగుల సైదులు, పాండురంగ చారి,బ్రహ్మచారి,దేవరాజ్, బ్రహ్మానందం,రామకృష్ణ, రవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## పారుపల్లి సమీపంలో కారులో ఆకస్మిక మంటలు .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం పారుపల్లి వాగు సమీపంలో సోమవారం కారులో ఆకస్మికగా మంటలు రావడంతో మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. రాజపేట నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న సందర్భంలో పారుపల్లి వాగు వద్ద రోడ్డుపై అకస్మాత్తుగా కారు ఆగిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు పరిశీలించేందుకు కారు దిగిన సమయంలో కారులో మంటలు వచ్చి పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనలలో ఇలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## ముదిరాజుల చరిత్ర మహోన్నతమైనది



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 11 వుదయం ప్రతినిధి : మానవ జాతిని మొదటగా పాలించింది ముదిరాజులేనని, వారి చరిత్ర మహోన్నతమైందని కాకిపరగ కులస్తులు వివరించారు. ఆదివారం రాత్రి రాజాపేట లోని ముదిరాజువాడలో రెండు సంవత్సరాలకోసారి వచ్చే యాచకులైన కాకిపరగ కులానికి చెందిన ఐదుగురు సభ్యుల బృందం ముదిరాజుల కుల చరిత్ర ఆటపాటలతో తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు వారిని సత్కరించి ఆర్థికంగా సాయం చేశారు.

## లింగదరిగూడెంలో సమగ్ర సర్వే బహిష్కరణ

బెల్లంపల్లి, నవంబర్11 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ, కులగణన సర్వేను తాండూర్ మండల చౌటపల్లి గ్రామపంచాతి లింగదరి గూడెం గ్రామంలో 35 కుటుంబాలు సర్వే బహిష్కరించారు. ఈ సందర్భంగా లింగరిదరి కోయ కుల సంఘం మండల అధ్యక్షుడు చందా నాగలింగం మాట్లాడుతూ. మా లింగదరి



కోయల కులస్తులకు ప్రభుత్వం కులం ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేసిందని, భూమి పట్టాదారు పాసుబుక్కులో ఎస్సి ఉండడం వలన సర్వే అధికారులు ఎస్సి అని ధృవీకరిస్తామని, లేదంటే కాలాన్ని కాలిగా ఉంచుతామని చెప్పగా మమ్ములను ఎస్టీలుగా ధ్రువీకరణ చేస్తేనే సర్వే చేయాలని లేదంటే వద్దని మూకుమ్మడిగా సర్వేను బహిష్కరించామని తెలిపారు. ఈ విషయంపై తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్ ను వుదయం ప్రతినిధి వివరణ కోరగా సర్వే బహిష్కరించినట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్కు తెలియజేస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు.

## క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ వెస్ట్, నవంబర్ 11(వుదయం విలేఖరి) : ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. నేడు వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న మంత్రి ఒక్కొక్కరిగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి గారికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడికక్కడే పరిష్కరించారు. గతంలో అధికారులకు నివేదించి, పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తుల పై ఆరా తీసిన మంత్రి, సంబంధిత అధాకారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి, పలు కారణాలతో పెండింగ్ లో వున్న దరఖాస్తుల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. ఆ యా శాఖల అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని పరిష్కారం చూపినందుకు గాను ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని, ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివి

### నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి



నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం ఎస్ ఎల్ బి సి లో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన "అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవానికి" ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.... మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి



సంవత్సరం నవంబర్ 11న "మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు.దేశంలో విద్యా వ్యవస్థ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు

## సమగ్ర సర్వేను పరిశీలించిన తహశీల్దార్



బెల్లంపల్లి, నవంబర్11 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలో కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే ఇంటింటా కార్యక్రమాన్ని తాండూర్ మండల తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, ఎంపిడిఓ శ్రీనివాస్ తో కలిసి బోయపల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని సర్వే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎఎస్ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. ప్రతి అధికారి తన పరిధిలో 2 కి మించి ఫిర్యాదులను పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు. నామమాత్రంగా ఫిర్యాదులను తీసుకోవద్దని, తప్పనిసరిగా పరిష్కరించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10% ఇండ్లను సర్వే చేయాలని, జిల్లా వ్యాప్తంగా సర్వేను వేగవంతం చేయాలని అన్నారు. అలాగే సర్వే ఫారాలను భద్రపరిచేందుకు ట్రంకు బాక్సులు ఇవ్వనున్నామని, ఎలక్షన్ సామాగ్రి పరిచినట్లుగానే ఈ ఫారాలను భద్రపరచాలని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులు పెంపొందించేందుకు గాను జీవనోపాదులు, అటవీ, చేనేత రంగాల కింద యంత్ర పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ఎంపీ లాడ్స్, ఇతర పథకాల కింద వీటికి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు ,వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన "దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనుల కు లబ్ది చేకూరనుందని, 26 రాష్ట్రాలు ,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు .అందువల్ల సంబంధిత డివిజన్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ప్రాంతాల గిరిజనులకు మేలు చేయాలని అన్నారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లా జాతీయ జాబితాలో చేరేందుకు కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 న దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారని, అయితే ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ విషయమై కో-ఆర్డినేషన్ మీటింగ్ తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సోమవారం( 54) ఫిర్యాదులు వచ్చాయి.

## ఆనాటి మధుర స్మృతుల యాదిలో

**చిన్ననాటి మిత్రులు ఒకే చోట కలిసిన ఆనందం**

**సెల్ ఫోన్ లో బంధీచేసుకున్న జ్ఞాపకాలు**

చిట్యాల నవంబర్11 (వుదయం ప్రతినిధి): విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి యోగక్షేమాలను పంచుకున్నారు. ఆటపాటలు డ్యాన్సతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని ఇకనుంచి అందరం టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 18 సం.ల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం,



ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మమ్మల్ని ఎంతో తీర్చి దిద్ది మేము స్థిరపడడానికి ఎంతో దోహదపడ్డారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.ఈ సందర్భంగాఉపాధ్యాయులు రవీందర్, అంజయ్య,

నర్సిరెడ్డి, కస్తూరి, శ్రీనివాస్ లని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల లింగస్వామి, కంబంపాటి సతీష్, అంతటి నాగరాజు, వెంకటేష్, విష్ణు, వరలక్ష్మి, స్వప్న, మహేష్, నరేందర్,శ్రీనివాస్, మహేందర్,మల్లేష్, లింగస్వామి నాగరాజు,నరేష్,రామస్వామి, శంకర్,మధు,జ్యోతి, ఝాన్సీ, వరమ్మ,శోభ, స్వాతి,రోజా, రాధా,సౌజన్య,అలివేలు, రుక్మిణి,స్వప్న, సరిత, మాధవిలత, సత్యనారాయణ, రమేష్,భాస్కర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ కోర్టు.



కోదాడ టౌన్ నవంబర్ 11(వుదయం ) కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు రెండు సంవత్సరాలపాటు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ గోవర్ధన్ రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారి వర్షం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు దేవ బత్తిని నాగార్జున, ఎలక సుధాకర్ రెడ్డి,సిలువేరు వెంకటేశ్వర్లు, శరత్ బాబు,ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య,సీతారామరాజు, బండి వీరభద్రం,అబ్దుల్ రహీం,కడారు వెంకటేశ్వర్లు,శ్రీధర్, హేమలత, నవీన్, హుస్సేన్,మంద వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి లయన్ వి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చేయూత




కాసిపేట నవంబర్ 11 (వుదయం విలేకరి)మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మల్కే పల్లి గ్రామానికి చెందిన ఆదివాసి తెగకు చెందిన విజయ్ పేదింటి కుటుంబానికి లయన్ మధుసూదన్ రెడ్డి చేయూత అందించారు. విజయ్ బీఎస్సీ చదువుతున్న సమయంలో పాఠశాల బిల్డింగ్ పైన నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి వెన్నెముక గాయమైన గాంధీ ఆస్పత్రిలో శాస్త్ర చికిత్స నిర్వహించినప్పటికీ సరి అయినా పద్ధతిలో శాస్త్ర చికిత్స వైద్యము అందక చేయి నుండి కాలు వరకు స్పర్శ కోల్పోయి నిరుపేద కుటుంబానికి చెందిన ఇతను మంచానికే పరిమితమై రోజువారి భోజనానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని అభ్యర్థిస్తూ లయన్ మధుసూదన్ రెడ్డికి తెలియపరచగా మానవతా దృక్పథంతో స్పందించి సోమవారం రెండు నెలల కు సరిపడా నిత్యవసర సరుకులను వారి తల్లిదండ్రులకు ఆఫీస్ ప్రాంగణంలో అందజేశారు. ఈ
కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాల మోహన్, సీనియర్ లైన్ మెంబర్స్ లయన్ కొత్త సురేందర్, లయన్ ఎస్ నాగేందర్, లయన్ రామాంజనేయులు,మాజీ సర్పంచ్ వేముల కృష్ణ పాల్గొన్నారు.

## రేణికుంటలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు



: యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజాపేట పశు సంవర్ధక శాఖ , తెలంగాణ ప్రభుత్వం,
మండల పశువైద్య శాల వారి ఆధ్వర్యంలో సోమ వారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో గేదెలలో, తెల్ల పశువులు,( ఆవులకు,యెడ్లకు) వాటి దూడలు( నాలుగు నెలల వయస్సు నుండి) పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమములో నార్మల్ మాజీ పాలక వర్గ సభ్యులు చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి, జి. అశోక్, టీ. శ్రీకాంత్ గ్రామ పశుపోషకులు , రైతులు పాల్గొన్నారు.

## బీజేవైఎం సభ్యత్వాలు నమోదు కార్యక్రమం

మానకొండూరు, ,నవంబర్11(వుదయం ప్రతినిధి): ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భూమాల్ల అనిల్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కర్ల లక్ష్మణ్, దేశిని అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి- లింగాపూర్ ఎస్సై ప్రవీణ్.



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో లింగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎన్ లింగాపూర్ పాఠశాలలో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ , సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా లింగాపూర్ ఎస్. ఐ ప్రవీణ్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ప్రవీణ్ గారు మరియు పోలీసు సిబ్బంది, జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు రాంచందర్, రోహిత్, వెంకటేశ్ , చంద్రశేఖర్,రజిత, సంఘవి ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది...ఎమ్మెల్యే

**రైతులకు ఇబ్బంది కలిగితే డైరెక్ట్ గా తన దృష్టికి తీసుకురావాలని సూచన చేసిన ఎమ్మెల్యే...**

**ఏ గ్రేడు 23 20 ..సాధారణ రకం 2300...**

**రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది....**

**జీవో నెంబర్ 27 ప్రకారం సన్న ధాన్యంకు 500 రూపాయలు బోనస్...**

**ప్రతి ఒక్క ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలి....**





పిన్నిపాక నియోజకవర్గం ,నవంబర్11(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు.
సొసైటీ ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని అధికారులు సూచించారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏ గ్రేడు కి2320,సాధారణ రకం కి2300 చొప్పున ధాన్యం కొనుగోలు జరుగుతున్న ట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల తెచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎటువంటి ఇబ్బందులు రైతులకు కలుగజేయొద్దని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు చేశారు. 500 రూపాయల బోనస్ కూడా జీవో 27 ప్రకారం సన్న రకం ధాన్యం కు ప్రభుత్వం అందిస్తున్నట్లు రైతులకు తెలియజేశారు. రైతులకు అన్ని రకాలుగా వ్యవసాయ శాఖ అధికారులు ఉంటారని ఎప్పుడు ఎటువంటి ఇబ్బంది వచ్చిన వారికి మీరు తెలియజేసుకోవచ్చని తెలిపారు .రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

# జర్నలిస్టు నేత మామిడి సోమయ్య పై తప్పుడు ప్రచారం

**-సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి**

**-సైబర్ క్రైం డీసీపీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు నేతలు**






హైదరాబాద్,నవంబర్11(వుదయం ప్రతినిధి): . తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పైన,అదే విధంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, రాజశేఖర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు తదితరులు హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ కవిత ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం మీద, అదేవిధంగా మూడున్నర దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై కొందరు వ్యక్తులు లేనిపోని అభండాలు వేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తమ సంఘం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన యూసుఫ్ కు సంబంధించిన ఒక అక్రమ కేసు విషయంలో ఇటీవల తాము రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కలిసిన ఫోటో, యూసుఫ్ క్రిమినల్ అంటూ ఫోటో మార్ఫింగ్ చేసి పలు తప్పుడు ఆరోపణలతో బ్రోచర్ ను సృష్టించారని, దానిని సోషల్ మీడియాలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వైరల్ చేశారని వారు ఆరోపించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై తప్పుడు ఆరోపణలతో సోషల్ మీడియాలో బ్రోచర్ ట్రోల్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఎవరి కుట్ర ఉందో బయటపెట్టాలని వారు సైబర్ క్రైం డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా,తన్నీరు శ్రీనివాస్, ఈ. చంద్రశేఖర్,జగదీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. పాండురంగారావు, మాజీ నేషనల్ సభ్యులు పద్మనాభరావు,కంతేటి రమాదేవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు లో ఘనంగా కార్తీక సోమవార పూజలు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 11(వుదయం ప్రతినిధి) కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్ నాగరాజులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక సోమవారం సందర్భంగా భూపాలపల్లి డిఎస్పీ అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి రాజబోయిన సునీత శ్రీశైలం దంపతులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి నందీశ్వరునికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలతో కలిసి దీప దానాలు చేశారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో ఉదయం నుండే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం రద్దీగా మారింది. క్యూలైన్ లో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డి.ఎస్.పి సంపత్ రావు విజయ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## అయ్యప్పస్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, వుదయం (నవంబర్ 11) తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో లి29,వ రోజులి దాతలుగా లికోదాడ పట్టణ వాస్తవ్యులు, శ్రీ నయనగర్ దుర్గా దేవీ శరన్నవరాత్రి ఉత్సవకమిటీ సభ్యులు, వ్యవహారించినారు,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య జంగ శ్రీను,పాలిక నరసింహారావు, బోలిశెట్టి కృష్ణయ్య, కక్కిరేణి రామారావు, మద్రు రవీందర్,తదితరులు,మరియు ఈరోజు సుమారుగా300 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...

## బుడిగ పద్మావతి కుటుంబ సభ్యులను పరామర్శ



అనంతగిరి ( వుదయం నవంబర్ 11) అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన బుడిగ పద్మావతి కుటుంబ సభ్యులైన రిటైర్డ్ ఏ సి పి అంజయ్య ను కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి సోమవారం పరామర్శించి బుడిగ పద్మావతి సమాధి వద్ద పూలమాలలు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బుడిగ అంజయ్య కుటుంబానికి ఏ ఆపద వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జ్ఞానేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గలో కొనసాగుతున్న అన్నదానం



బెల్లంపల్లి, నవంబర్11 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి మండలం కన్నాల బుగ్గ బుగ్గ రాజా రాజేశ్వర దేవాలయం ప్రాంగణంలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన అన్నదానం కార్యక్రమం ప్రతి సోమవారం కొనసాగుతుంది. ఈ సోమవారం దాత బెల్లంపల్లి పట్టానానికి చెందిన మిట్ట చంద్రయ్య దంపతుల సహకారంతో భక్తులకు అన్నదానం తో పాటు ట్రస్టుకు వంట పాత్రలు అందించినట్లు అన్నదాన ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి శ్రీ రాములు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నపర్సన కార్యమానికి దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భక్తులు వెంకటస్వామి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

బోథ్, ,నవంబర్11(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి అన్నారు. సోమవారం భీంపూర్ మండలంలోని తన స్వగ్రామం వడూర్ గ్రామం నుంచి ప్రారంభించిన సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ వివరాలను పూర్తి సమాచారాన్ని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ మండల తహశీల్దార్ నలందప్రియ, ఎంపీడీఓ, తదితరులు ఉన్నారు.

# సత్య ప్రీతి

సత్యాన్వేషణ నిజ నిర్ధారణ
సత్య ప్రచురణ, సత్య ప్రచారం ప్రసారం
ఒక ప్రాణాంతక వ్యామోహం
అనురక్తి ఆబంధము ప్రీతి
పెక్కువ, ప్రశ్రయము, ప్రియత్వము,
సంప్రీతి, సౌభాగ్యము, సౌహార్దము, స్మరము, హార్దము, హృచ్ఛయము.
పట్టిన వారికి అదే ప్రాణవాయువు
అది లేక జీవించజాలరు
ప్రాణ త్యాగానికి సిద్ధం
సత్య త్యాగానికి కాదు
సర్వ శిక్షలకు సంసిద్ధము
విషపాన శిక్షకు సరేనన్న సోక్రటీస్
సత్యసాధన త్యజింపుకు వ్యతిరేకం
విషముతో నిధనము కానీ
సత్యమే అమరము నిత్యము
సోక్రటీస్కి కలిగిన నష్టమేమిటి?
ఆ మూరు లకు జరిగిన ప్రాపణము ఏది?

# గౌడ్స్ ఎస్టి హెూదాను కావాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధం..

## ఆదివాసి సమాజానికి న్యాయం చెయ్యని కాంగ్రెస్ పాలన మాకొద్దు..

## జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం నవంబర్ 11(వుదయం ప్రతినిది)గిరిజనేతరులైన గౌడ్స్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీ హెూదా కావాలనుకోవడం విడ్డూరమని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఎద్దేవా చేశారు. సోమవారం నాడు వెంకటాపురం మండల వ్యాప్తంగా ఆదివాసీ గ్రామాలను విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా కమ్మరిగూడెం గ్రామంలో ఆదివాసి పెద్దలతో యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం సాయి ప్రసంగిస్తూ, గిరిజనేతరులు (నాన్ ట్రైబ్)అయిన గౌడ్స్ ఎస్టీలుగా గుర్తించమని అడగడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన మండిపడ్డారు,1950 జనవరి 26న రాష్ట్రపతి షెడ్యూల్ ఆదిమ తెగలను గుర్తించి రాజ్యాంగంలో ఆదివా తెగల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించారని ఆయన గుర్తు చేశారు.ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడ్స్ కులస్తులను కుల గణన నమోదులో బిసి,బీ గానే నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో జీవించే నైతిక హక్కు వలస గిరిజనేతరులకు ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఆదివాసి ప్రాంతానికి బతుకుదెరువు కోసం ఏజెన్సీలోకి వలస వచ్చిన గౌడులను తిరిగి మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వార్థం కోసం 1976 సంవత్సరంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చి ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇప్పుడు మరల గౌడులను ఎస్టీలలో కలపాలని ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన మండిపడ్డారు. గిరిజన పాలకిమండలి ఆమోదం లేకుండా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకూడదని ఆయన గుర్తు చేశారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతం గిరిజన చట్టాలను నిర్వీర్యం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టుతుందని, ఆదివాసి సమాజం మేలుకొలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు.మన చట్టాలు మన జీవోలు కాపాడుకునే దిశగా యువత ఉద్యమాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పర్శిక మోహనరావు, పూనెం రవి,పర్శిక సూరి బాబు,గణపతి ఉన్నారు,

# కనుల పండువగా దేవాలయ వార్షికోత్సవం.

కోదాడ రూరల్ నవంబర్ 11(వుదయం ) కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో అభయాంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవ వేడుకలు పత్తిపాక కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వంగిపురం పవన్ కుమార్ ఆచార్యులు బృందం చే కనుల పండువగ నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుంచే స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో అలంకరించి పుష్పాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని జరిపారు. జైశ్రీరామ్ నామస్మరణతో ప్రాంగణమంతా మారుమోగింది. భక్తులు స్వామివారి వద్ద అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



# రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దు

## .పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను విక్రయించి మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. చిన్నవంగర శివారు లోని వాసవి కాటన్ ఇండస్ట్రీలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం ద్వారానే పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. పత్తిలో తేమశాతం తక్కువగా ఉండేలా చూసుకుంటే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అకాల వర్షాలతో పత్తి పంట దిగుబడి తగ్గిందని, రైతులు పండించిన ప్రతి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల రైతన్నలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసి, రైతుల పక్షపాతిగా చరిత్రలో నిలిచిందన్నారు. రైతులకు మరింత సౌకర్యవంతంగా రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ మొబైల్ యాప్ రూపొందించి తద్వారా అన్ని



వివరాలు ఇంట్లో ఉండి తెలుసుకునేలా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు మండల అధ్యక్షుడు సంతోష్, సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వర రావు, విజయ్ పాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, బానోత్ రవీందర్ నాయక్, వైస్ చైర్మన్ భట్టు నాయక్, సోమ శేఖర్, సీసీఐ ఇంఛార్జి విజేందర్ రెడ్డి, వాసవి ఇండస్ట్రీస్ నిర్వాహకులు విశ్వ ప్రసాద్, శ్రవణ్, ప్రశాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొంగల హల్ చల్

లక్షెట్టిపేట, నవంబర్ 11:(వుదయం ప్రతినిధి):– పట్టణం లో దొంగలు హల్ చల్ చేశారు. సోమవారం తెల్లవారుజాము ఫిర్దోస్ నగర్ 15వ వార్డు నివాసి అయిన ఇసాక్ ఇంట్లో దొంగలు చెలరేగిపోయి పదివేల రూపాయల నగదు, రెండు తులాల బంగారం దొంగతనం అయినట్లు ఇంటి యజమాని తెలిపారు. ఇంటి యజమాని తెలిపిన వివరాల ప్రకారం గత పది రోజుల నుంచి బంధువుల ఇంటికి కాలేశ్వరం వెళ్ళగా తిరిగి వచ్చి చూడగా దొంగతనమైనట్లు గుర్తించామని అన్నారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగతనం జరగడంతో ఒక్కసారిగా కాలనీవాసులు ఉలిక్కిపడుతున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. విలువైన బంగారు నగలు, నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనం జరగడంతో పట్టణ ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారు.



# పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ నడిగూడెం నవంబర్ 11(వుదయం)గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ క్రీడా కుసుమాలుగా తయారవుతున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలలకు, గ్రామాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారము 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థుల మార్చి ఫాస్ట్ ను స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే, బిఆర్ అంబేద్కర్, ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహము కల్పిస్తుందన్నారు. గురుకుల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. నాలుగు రోజులపాటు జరిగే స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రతిభను చాటి పాఠశాలలకు మంచి పేరు తేవాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. నడిగూడెంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని ఈ మేరకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, డి సి ఓ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పద్మ, వెంకటేశ్వర్లు, అరుణకుమారి, విజయలక్ష్మి, ఎంఈఓ ఉపేందర్ రావు, మాజీ జడ్పిటిసి బాణాల కవిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ రాజేష్, నాయకులు పుల్లారెడ్డి, నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన పదవ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్





లక్షెట్టిపేట నవంబర్ 11: (వుదయం ప్రతినిధి):– పట్టణంలోని సాంఘీక సంక్షేమ పాఠశాలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 10వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2024–25 అంగరంగ వైభావంగ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమనికి రాష్ట్ర గిరిజన సంక్షేమ చైర్మన్ కోట్నాక తిరుపతి ముఖ్య అతిధిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాళేశ్వరం జోన్1 కు చెందిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి విద్యార్థులు దాదాపు 1300 మంది ఈ పోటీలలో పాల్గొంటున్నారని వారందరికి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసి పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. జోనల్ ఆఫీసర్ అరుణ కుమారి మాట్లాడుతూ కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పది పాఠశాలల విద్యార్థులు దాదాపు పదమూడు వందల మంది ఈ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు హాజరయ్యారు నేటి నుండి నాలుగు రోజులు ఈ క్రీడలు జరుగుతాయి వచ్చిన వారందరికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది , ఆయా పాఠశాలలకు చెందిన పిఈటిలు, పీడీలు ప్రిన్సిపాల్ లు సీనియర్ స్టాఫ్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల నుండి పిఈటీలను వినియోగిస్తూ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేస్తామని అన్నారు , క్రీడలు అంటేనే గురుకుల పాఠశాలలకు పెట్టిందిపేరు ఇప్పటికే జాతీయ స్థాయిలో ఎన్నో మెడల్స్ గురుకుల పాఠశాలల విద్యార్థులు సాదించి తెలంగాణ కు పేరు తీసుకు వచ్చారు అకాడమిక్ సైడ్ లో కూడా మంచి మంచి ర్యాంక్ లు సూచిస్తున్నారని అన్నారు పిల్లలు ఈ స్థాయిలో రానించేందుకు సహకరిస్తున్నా ప్రతీ ఇక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 11(వుదయం ప్రతినిధి) మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మహాదేవపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి ఆధ్వర్యంలో భారత రత్న భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు మాజీ జడ్పిటీసీ,గుడాల అరుణ–శ్రీనివాస్,మైనార్టీ సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఇర్షాద్, హాబీబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగం సంతోష్ .చక్రధర్ .మిరాజ్ హరీష్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## – మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేంద్రరెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆపరేటివ్ అధికారి ప్రవీణ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, సముద్రాల వెంకటేష్, చాడ కరుణాకర్ రెడ్డి, ఏఈఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రైతులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా మార్చొద్దని గడ్డపోతారం గ్రామస్తుల వినతి

ప్రజావాణి కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు



జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా కాకుండా పంచాయతీ గానే కొనసాగించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీగా చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పరిశ్రమలు విడుదల చేస్తున్న వాయు కాలుష్యం జల కాలుష్యంతో విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాపోయారు. వైద్యం చేయించుకోలేని పరిస్థితులు నెలకొన్న వన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడితే ప్రజల జీవన ఉపాధి దెబ్బతింటుందని, వ్యవసాయం కూడా చేసుకోలేని పరిస్థితి ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పంచాయతీ కంటే మున్సిపల్ టాక్స్ లు స్థానిక పేద ప్రజలు కట్టలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ గానే గడ్డపోతారం న్ని యధావిధిగా కొనసాగించాలని విన్నపాలు చేశారు. కార్యక్రమంలో గడ్డపోతారం గ్రామస్తులు నారా బోయిన శ్రీనివాస్, నాగరాజు, బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో సందడిగా సదర్ ఉత్సవాలు



జిన్నారం మండలం ,నవంబర్11(వుదయం ప్రతినిధి): జిన్నారంగ్రామాల్లో సదర్ ఉత్సవాలు యువతలో ఐక్యమత్యం పెంచుతాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జిన్నారం మండల కేంద్రంలో యాదవ సోదరులు నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో దున్నపోతుల విన్యాసాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సదర్ ఉత్సవాలు యువతలో ఐక్యమత్యం పెంచుతాయని కొనియాడారు. సదర్ ఉత్సవాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సోదరులు ప్రతాపరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సోదరులు, నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు పరీక్ష కేంద్రాన్ని ముందే చూసుకోవాలి

## : అదనపు కలెక్టర్ నగేష్




మెదక్, ( 2024 నవంబర్ 11 వుదయం ప్రతినిధి : ఈ నెల 17, 18 వ తేదీన నిర్వహించే గ్రూప్ -111 పరీక్షపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ తో కలిసిఅదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17, 18 వ తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకు , మధ్యాహ్నం 03.00 గంటల నుండి సాయంత్రం 5-30 కొనసాగే గ్రూప్ - 111 పరీక్షకు జిల్లాలో 5867 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ - 06, రూట్ ఆఫీసర్స్ - 06, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ - 19, విధులు నిర్వహిస్తారని తెలిపారు.కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరూ పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ తీసుకెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో మహిళలు, పురుషులకు వేరువేరుగా తనిఖీ గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని, ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ - 111 పరీక్షను జిల్లాలో పగడ్బందీగా నిర్వహించడానికి పోలీస్ నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 పరీక్షా కేంద్రాలకు గాను 16 లొకేషన్స్ ఏర్పాటు చేసినట్లు మెదక్ సబ్ డివిజన్ - 12 పరీక్షా కేంద్రాలు నిర్వహించగా, తూప్రాన్ సబ్ డివిజన్లో -07 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సెంటర్ కు( 05) మంది పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి అందరి సమన్వయంతో పటిష్ట భద్రత నడుమ పరీక్షలు విజయవంతంగా కొనసాగడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఆర్సీఓ నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు సూచనలుపరీక్షా సమయానికి గంటన్నర ముందు నుంచే అభ్యర్థుల్ని హాల్లోకి అనుమతిస్తారు. పరీక్షకు అరగంట ముందే గేట్లు మూసివేస్తారు. అభ్యర్థులు కేవలం చెప్పులు ధరించాలి. బూట్లు వేసుకుని రాకూడదు.- బయోమెట్రిక్ తప్పనిసరిపరీక్ష కేంద్రంలో ప్రవేశించిన అభ్యర్థి నుంచి బయోమెట్రిక్ వేలిముద్రలు సేకరిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లడానికి వీల్లేదు. అభ్యర్థుల సౌకర్యార్థం అరగంట కోసారి బెల్ మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తారు. అవసరమైతే ఇన్విజిలేటర్లను అడిగి సమయం తెలుసుకోవచ్చు అభ్యర్థులు పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు అని వివరించారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం



కాసిపేట నవంబర్ 11 (వుదయం విలేకరి) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ తెలిపారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు నెలకు 16 మాస్టర్లు ఉండాలని లేని వారి పేర్లను సుమారు 410 మంది పేర్లను నోటీసు బోర్డు వేయడానికి తీవ్రంగా ఖండించారు. అధికారులు వేసిన నోటీసు బోర్డు లో 190 మాస్టార్లు అయినవారు ఉన్నారని అవన్నీ పరిగణిలోకి తీసుకోకుండా కేవలం 16 మాస్టర్లు లేని వారు అని చెప్పి పేర్లు నోటీసు బోర్డు లో వేయడం వల్ల 190 మాస్టర్లు చేసిన కార్మికుల మనోభావం దెబ్బతింటుంది అని యాజమాన్యం వారి పేర్లను తొలగించాలని 100 మాస్టారు లేని కార్మికులకు కౌన్సిలింగ్ చేసి వారిని డ్యూటీకి వచ్చే విధంగా చూడాలనీ అన్నారు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని వారు సానుకూల స్పందించి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని అన్నారు గనిలో సేఫ్టీ మెటీరియల్ డబుల్ స్ట్రాప్ రేకులు, లైన్మెన్ కీలలు, చేతి బ్లౌజులు, గరం కోట్లు, ఆర్ బి సి రాడ్స్ రాకపోవడం, స్టవ్వింకు తడకలు రాకపోవడం, వల్ల కార్మికులు ఇబ్బంది గురవుతున్నారు అని యాజమాన్యం వెంటనే తెచ్చి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఆర్పిసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియపరచారు ఈ కార్యక్రమంలో మీనుగు లక్ష్మీనారాయణ పిట్టి కార్యదర్శి వి రాజేందర్ పార్వతి సురేష్ సహాయ కార్యదర్శి బియ్యాల రాజన్న వెంకటేష్ అటికిటి సందీప్ ఆర్డిఓ రవీందర్ జాడి శంకర్ శ్రీనివాస్ రఘురాం తిరుపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# మజీద్ స్థలం కోసం ముస్లింల వినతిపత్రం



పెద్దపల్లి ,నవంబర్11(వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీ మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ముస్లింలు ప్రార్థన కోసం మజీద్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని, స్థల కేటాయింపు కోసం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. స్థానిక ముస్లింలకు మజీద్ స్థలం కేటాయించడం సమాజంలో శాంతి, సామరస్యం పెంపొందించడంలో ముఖ్యమని సంఘం నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మోబిన్, అబ్దుల్ మన్నన్, సయ్యద్ సలావుద్దీన్, ఎండి అజ్మత్, వసీం రాజా, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం వాసాలమర్రి గ్రామదేవతల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద పలుగుల మైసమ్మ తల్లి దేవాలయం విషయమై యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, సిఐ కొండలరావు, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని కులాల వారీగా కులానికి ఇద్దరు చొప్పున ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ కులమత బేధం లేకుండా అందరూ సమానమేనని అన్నారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అందరూ సమిష్టిగా ఉండి గ్రామ దేవతల దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



పెద్దవంగర, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):బీఆర్ఎస్ క్రియాశీలక నాయకుడు చిలుక టైటస్ (41) అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. టైటస్ అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నమ్మిన బంటు అని, ఆయన పార్టీకి సుదీర్ఘ కాలంగా అందించిన సేవలను మరువలేనివని చెప్పారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, కొరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

ధోని శ్రీశైలం.



బెజ్జూర్ నవంబర్ 11, (వుదయం ప్రతినిధి )స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉప రిటర్నింగ్ అధికారి ధోని శ్రీశైలం అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ సమస్త గత ఎన్నికలు నిర్వహణలో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొత్తపెల్లి శ్రీనివాస్ ,ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు ఎన్నికల ఇన్చార్జి ఎలుముల మల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధోని శ్రీశైలం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ విషయాన్ని ప్రజలకు వివరించి బిజెపి అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల వనిచేయాలన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరీష్ బాబు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని దీంతో అభివృద్ధి కొంటుపడుతుందన్నారు. బిజెపి కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సభ్యత్వ నమోదు ముందుండాలని ప్రతీ కార్యకర్త 100 మందిని సభ్యత్వ నమోదు చేసినట్లయితే క్రియాశీల సభ్యత్వం పొందే అవకాశం ఉంటుందన్నారు. సభ్యత్వం చేసిన కార్యకర్తలకు పార్టీలో గౌరవం పదవులు దక్కే అవకాశం ఉంటుందన్నారు. పార్టీకి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలకు చేయాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరు అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. బెజ్జూర్ మండలంలో లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్చార్జి ఎలుముల మల్లయ్య ,మాజీ జెడ్పిటిసి సభ్యులు పాల్వాయి సుధాకర్, రావు ,మాజీ ఎంపీపీలు కొప్పుల శంకర్ ,కొండ్ర నోహర్ గౌడ్ ,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యానగర్ లో భారత మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్య దినోత్సవం మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళులర్పించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి విద్యార్థులు మైనార్టీ నాయకులతో కలిసి సహ పంక్తి భోజనం చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం మైనార్టీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంక్ లు సాదించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో నాణ్యమైన విద్య కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు కుల మత రహిత రాష్ట్ర సాదనే లక్ష్యంగా మైనార్టీ గురుకులాల్లో నాన్ మైనార్టీ లకు 20 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో చదువు తో పాటు సంస్కారం అలవడుతుందని తాను ప్రభుత్వ పాఠశాల విధ్యర్థినేనని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో డైట్ చార్జీలు పెంచారని విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చిత్రు నాయక్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ బద్దం లత జగన్ మైనార్టీ వెల్ఫేర్ సూపరిండెంట్ మహమూద్ అలి అఫ్సర్ ఆర్ ఎల్ సి దాసరి రాజేందర్ ప్రిన్సిపాల్ మహేందర్ కౌన్సిలర్ లు కుసరి అనిల్ బోడ్ల జగదీష్ కమల్ పంబాల రాం కుమార్ నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్ వంశీ రామకృష్ణ తిరుపతి మహేష్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ ఈ పీ-2020 పై అధ్యాపకుని రచన.




లక్షెట్టిపేట, నవంబర్ 11(వుదయం ప్రతినిధి):- జాతీయ విద్యా విధానం -2020 లో ఇండియా ఎదుర్కొనే సవాళ్లు,చేయాల్సిన మార్పులు అనే అంశం పై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పత్తి చంద్ర శేఖర్ నూతన చాప్టర్ ను రచించిన ఘనతను దక్కించుకున్నారు.

ఈ అధ్యాపకుడు రచించిన పలు విశ్లేషణత్మాక విషయాలు నూతన విద్యా విధానంలో పెను మార్పులకు నాందిగా నిలువనున్నాయి. కేంద్ర ఉన్నత విద్యా విభాగం ఆధ్వర్యంలో వెలువడుతున్న ప్రముఖ రాజా రాం మోహన్ రాయ్ నేషనల్ ఏజెన్సీ ఐ ఎస్ బీ ఎన్ 978-81-978596-2-5 అనే పుస్తక రూపంలో ఇటీవల మార్కెట్ లోకి విడులైంది. అధ్యాపకుని ఘనతను గుర్తించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ మహాత్మా ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది డా.చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి

చొప్పదండి, ,నవంబర్11(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా, నియోజకవర్గంలో సోమవారం కలెక్టరేట్లో అబుల్ కలామ్ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యకర్మంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి,


అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రభంజనం

దుబ్బాక, ,నవంబర్11(వుదయం ప్రతినిధి): జాతీయ స్థాయి మూడవ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన విద్యార్థులు రెండు బంగారు పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ సోమవారం తెలిపారు. షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. కరాటే విద్య నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ, మానసికంగా, శరీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

జనగామ, ,నవంబర్11(వుదయం ప్రతినిధి): :మహబూబాబాద్ జిల్లా మరిపెడ లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దని తెలిపారు. ధాన్యం తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తెచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం లో కోత విధించకూడదని హెచ్చరించారు.

# బిజినెస్




## నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు..




గత వారం నష్టాలతో ముగిసిన సూచీలు ఈ వారాన్ని కూడా అదే ధోరణిలో ప్రారంభించాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టానికి పడిపోవడం, విదేశీ మదుపర్లు చైనా వైపు నిధులు మళ్లిస్తుండడం వంటి కారణాలతో దేశీయ సూచీలకు నష్టాలు తప్పడం లేదు. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు, ఈ వారంలో వెల్లడి కానున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కారణంగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారి ప్రస్తుతం కోలుకుంటోంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నష్టాల్లో కదలాడుతోంది. శుక్రవారం ముగింపు (79, 486)తో పోల్చుకుంటే దాదాపు 180 పాయింట్ల నష్టంతో 79, 298 వద్ద సోమవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింతగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో ఏకంగా 480 పాయింట్లు కోల్పోయి 79, 001 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 105 పాయింట్ల నష్టంతో 79, 451 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 140 పాయింట్లకు పైగా పడిపోయింది. ప్రస్తుతం 9 పాయింట్ల స్వల్ప నష్టంతో 24, 138 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎమ్ఆర్ఎఫ్, బయోకాన్, ఇన్ఫోఎడ్జ్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. ఆర్తి ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, కమిన్స్, దీపక్ నైట్రేట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 419 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 4 పాయింట్ల స్వల్ప నష్టంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.38గా ఉంది.



## ఆర్థికం.. మందగమనం

### పడిపోతున్న పట్టణ వినిమయం

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టచ్చినట్లు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక వేగంగా వృద్ధి చెందుతోన్నామని బిజెపి పాలక వర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశంలోని పట్టణ ప్రజల్లో వినియమం తగ్గడం, కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం చోటు చేసుకుంటుంది. అధిక వడ్డీ రేట్లు, హెచ్చు పన్నులకు తోడు కుటుంబ రుణ భారాలు పెరిగిపోతూ.

. వ్యక్తిగత రుణాలు చెల్లించలేని పరిస్థితులు పెరుగుతున్నాయి. వెరసీ ఈ ప్రభావం కార్పొరేట్ కంపెనీల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఇటీవల సెప్టెంబర్ త్రైమాసికంలో అనేక కంపెనీల ఆదాయాలు భారీగా పడిపోయాయి. మరోవైపు దలాల్ స్ట్రీట్ అమ్మకాల ఒత్తిడితో బెంబెలెత్తుతోంది. స్టాక్ మార్కెట్లలో పండుగ వాతావరణం ఆవిరై మదుపర్లు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలన్నీ మాంద్యానికి సంకేతాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆదాయాలు తగ్గడంతో పట్టణ వినిమయం భారీగా పడిపోతోంది. ముఖ్యంగా అధిక వడ్డీ రేట్లు, హెచ్చు ద్రవ్యోల్బణంతో చిన్న మొత్తాల రుణాలు పొందిన వారు తిరిగి సకాలంలో చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లోనూ పెంపుదల అంతంత మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో విత్తయేతర కార్పొరేట్ కంపెనీలు తమ సిబ్బంది వేతన వ్యయాలను 0.8 శాతమే పెంచాయి. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో 1.2 శాతం పెంపుదల ఉంది. దీని ప్రభావాలు ఇప్పుడు అన్ని రంగాలపై కనబడుతోందని నెస్లే ఇండియా సిఇఒ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. ప్రీమియం వినియోగం బలంగానే ఉన్నప్పటికీ.. మధ్యస్థ విభాగంలో ఒత్తిడి నెలకొందన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో తమ అమ్మకాల్లో కేవలం 1.4 శాతం పెరుగుదల మాత్రమే ఉందన్నారు. గత రెండేళ్లలో ఇదే అత్యల్ప వృద్ధి రేటు అన్నారు. పండగ సీజన్‌లో స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి) విభాగంలో అమ్మకాలు పడిపోయి 7 లక్షల కార్లు నిల్వ ఉండిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ రుణాల జారీలోనూ పతనం పెరిగింది. ఈ పరిణామాలు మధ్యతరగతి ప్రజల్లో ఆదాయాల పతనాన్ని, మందగమనాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## స్విగ్గీ, జొమాటో దూకుడు..

### మరిన్ని కొత్త సేవల్లోకి ఫుడ్ ప్లాట్‌ఫామ్స్?




ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో కొత్తతరహా సేవలందించడంపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. తొలుత ఫుడ్ డెలివరీ వరకు మాత్రమే పరిమితమైన ఈ రెండు కంపెనీలు.. తర్వాత క్విక్ కామర్స్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. తాజాగా మరిన్ని సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఆలోచన చేస్తున్నట్లు 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. ఇటీవల ఐపీఓకు వచ్చి సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న స్విగ్గీ... త్వరలో 'యెల్లో' పేరిట కొత్త సేవలను ప్రారంభించాలనుకుంటోందని తెలిసింది. లాయర్లు, థెరపిస్టులు, ఫిట్‌నెస్ ట్రైనర్లు, ఆస్ట్రాలజర్లు, డైటీషియన్లను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకొచ్చే ఆలోచన చేస్తోందని తెలిసింది. అయితే దీన్ని వేరే యాప్‌గా సేవలందించాలా? స్విగ్గీ యాప్‌లోనే అంతర్భాగంగా కొనసాగించాలా అన్నదానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని తెలిసింది. దీంతోపాటు 'ప్రీమియం కస్టమర్ల కోసం 'రేర్' పేరిట ఫార్ములా 1 రేస్, మ్యూజిక్ కాన్సర్ట్, ఆర్ట్ ఎగ్జిబిషన్లకు ప్రవేశం కల్పించాలనుకుంటోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు జొమాటో కూడా వాట్సప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకొనే సదుపాయం తీసుకురావాలని అనుకుంటోందని తెలిసింది. ఫుడ్ ఆర్డర్ విషయంలో చాట్‌బాట్‌ల స్థానంలో మనుషులను వినియోగించాలన్నది జొమాటో ఆలోచన. దీంతో పాటు తన క్విక్ కామర్స్ వేదిక బ్లింకిట్ ద్వారా అర్బన్ కంపెనీ తరహాలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్ సేవలను చేర్చేందుకూ మరో వేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫుడ్, క్విక్ కామర్స్‌తో పాటు పేటీఎం నుంచి టికెటింగ్ బిజినెస్ కొనుగోలు ద్వారా ఇప్పటికే పలురకాల సేవల్లోకి జొమాటో ఎంట్రీ ఇచ్చింది. తాజాగా జొమాటో ఫుడ్ రెస్క్యూ అనే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఎవరైనా వినియోగదారులు క్యాన్సిల్ చేసిన ఆర్డర్లను సమీపంలోని కస్టమర్లు డిస్కౌంట్‌కు కొనుగోలు చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తుంది. జొమాటో సీఈఓ దీపిందర్ గోయెల్ ఈ విషయాన్ని వెల్లడించారు. దీనివల్ల తక్కువ ధరతోపాటు వాటిని నిమిషాల్లో అందుకోవచ్చని పేర్కొన్నారు. ఫుడ్ వేస్టేజీని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో తన అభిప్రాయాలను పంచుకున్న వ్యక్తికి దీపిందర్ 'కలిసి పనిచేద్దామంటూ' ఆఫర్ కూడా ఇచ్చారు.

## అత్యధికంగా రిలయన్స్‌కు నష్టం..




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టంతో టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1,55,721.12 కోట్లు హరించుకుపోయింది. గతవారం మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయిన సంస్థల్లో రిలయన్స్ నిలిచింది. గత వారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 237.8 పాయింట్లు (0.29 శాతం) నష్టంతో ముగిసింది. రిలయన్స్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ వృద్ధి చెందింది. రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 74,563.37 కోట్లు నష్టపోయి రూ. 17,37,556.68 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ. 26,274.75 కోట్లు కోల్పోయి రూ. 8,94,024.60 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 22,254.79 కోట్లు కోల్పోయి రూ8,88,432.06 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 15,449.47 కోట్ల నష్టంతో రూ. 5,98,213.49 కోట్లకు చేరుకున్నది. ఎల్ఐసీ ఎం-క్యాప్ రూ. 9,930.25 కోట్ల పతనంతో రూ. 5,78,579.16 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ. 7,248.49 కోట్లు పతనమై రూ. 5,89,160.01 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 57,744.68 కోట్లు పుంజుకుని రూ. 14,99,697.28 కోట్లకు పెరిగింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ. 28,838.95 కోట్లు వృద్ధి చెంది.. రూ. 7,60,281.13 కోట్లకు చేరుకున్నది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 19,812.65 కోట్లు పెరిగి రూ. 7,52,568.58 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ. 14,678.09 కోట్లు పెరిగి రూ. 13,40,754.74 కోట్ల వద్ద నిలిచింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంకు, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎల్ఐసీ నిలిచాయి.



## మరోసారి తగ్గిన పసిడి-వెండి రేట్లు

దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. ఇప్పటికే పసిడి రేట్లు నిదానంగా తగ్గుతుండటంతో కొనుగోలుదారులు నగల దుకాణాల వైపు చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే బంగారం, వెండి ధరలు సూచనప్రాయంగా తెలుపబడుతున్నవి. వీటిపై జీఎస్టీ, టీసీఎస్, ఇతర పన్నులు, సుంకాలు అదనంగా ఉండవచ్చు. కచ్చితమైన ధరల కోసం స్థానిక నగల దుకాణాల్లో సంప్రదించాల్సి ఉంటుంది. సోమవారంనాటి ధరలు చూస్తే.. తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం తులం (10 గ్రాములు) ధర రూ. 550 తగ్గి రూ. 72,200 లకు వచ్చింది. అలాగే 24 క్యారెట్ల బంగారం రూ. 600 క్షీణించి రూ. 78,760 లకు తగ్గింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదే స్థాయిలో ధరలు తగ్గాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలోనూ బంగారం ధరలు తగ్గుదలను నమోదు చేశాయి. 22 క్యారెట్ల బంగారం రూ. 550 తగ్గి రూ. 72,350 వద్దకు, 24 క్యారెట్ల బంగారం రూ. 600 తగ్గి రూ. 78,910 వద్దకు దిగొచ్చింది. దేశంలో వెండి ధరలు కూడా నేడు తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో కేజీ వెండిపై రూ. 1000 తగ్గి రూ. 1,02,000 వద్దకు చేరింది.

## మరింత ఘాటెక్కిన ఉల్లి..?



దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ. 40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ. 70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ. 80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఐదు సెషన్లలోనే రూ.20 వేల కోట్ల ఎఫ్‌పీఐల ఉపసంహరణ..!

దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిరాటంకంగా నిధుల ఉపసంహరణ కొనసాగుతున్నది. గత ఐదు సెషన్లలో సుమారు రూ. 20 వేల కోట్ల విలువైన పెట్టుబడులను ఫారిన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఉపసంహరించారు. దేశీయ స్టాక్ విలువలు ఎక్కువగా ఉండటంతోపాటు చైనా షేర్లు ఆకర్షణీయంగా మారడం దీనికి కారణం. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఈ నెల 4-8 మధ్య ఎఫ్‌పీఐలు రూ. 19,994 కోట్ల విలువైన నికర పెట్టుబడులు ఉపసంహరించారు. గత నెలలో 94,017 కోట్ల విలువైన వాటాలను విత్ డ్రా చేశారు. 2020 మార్చిలో ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ. 61,973 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు. సెప్టెంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు తొమ్మిది నెలల గరిష్ట స్థాయిలో రూ. 57,724 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ %-% మే నెలల్లో రూ. 34,252 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు ఎఫ్‌పీఐలు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో బాధ్యతలు స్వీకరిస్తారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కార్పొరేట్ సంస్థల ఫలితాలు, రిటైల్ ఇన్వెస్టర్ల వ్యవహార శైలి తదితర అంశాలను బట్టి ఎఫ్‌పీఐలు ప్రభావితం అవుతాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## జన గణనపై మీనమేషాలు

న్యూఢిల్లీ : 2021లో జరగాల్సిన జనగణన చాలా ఆలస్యంగా వచ్చే సంవత్సరంలో ప్రారంభం కావచ్చని ఇటీవల వార్తలొచ్చాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ విశ్వసనీయ వర్గాలు తెలిపిన దాని ప్రకారం జనగణన జరిగిన తరువాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంటుంది. 2029 నాటికి అమలు చేస్తామన్న మహిళా రిజర్వేషన్లు కూడా జనాభా లెక్కలతో ముడి పడి ఉన్నాయి.. మోడీ, అమిత్ షా ద్వయం అదేపనిగా ఊదరగొడుతున్న జమిలి ఎన్నికల మాట సరేసరి. జనగణనపై ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తూనే వుంది. జనాభా లెక్కల సేకరణ, జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్), డి లిమిటేషన్ వంటివి చేపట్టేందుకు ఎలాంటి నిర్దిష్ట టైమ్‌టేబిల్ ఏదీ ఇంతవరకు వెలువడలేదు. రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజరు కుమార్ నారాయణ్ సెంట్రల్ డిప్యుటేషన్ గడువును 2026 ఆగస్టు వరకు పొడిగించిన నేపథ్యంలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది ప్రారంభమవుతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. 2011 జనాభా లెక్కల సేకరణకు ఏడాది ముందు నుంచే హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ ప్రక్రియ మొదలైంది. ఆ మూస ప్రకారం 2025 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ పది మాసాల క్రితమే మొదలు కావాల్సింది. జనాభా రిజిస్ట్రార్ సేకరించిన గణాంకాల రిపోర్టును ప్రకటించడానికి ముందు రాష్ట్రాల శాసన సభలు సాధారణ మెజార్టీతో దానిని ఆమోదించాల్సి ఉంటుంది. . ఈ లాంఛనాలన్నీ పూర్తయ్యేందుకు తగినంత వ్యవధి అవసరం.

## భారత్ పర్యటనకు రష్యా ఫస్ట్ డిప్యూటీ పీఎం..



న్యూఢిల్లీ : రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత్‌లో పర్యటించనున్నట్లుగా ఆ దేశ రాయబార కార్యాలయం ఆదివారం పేర్కొంది. ఇందులో భాగంగా నవంబర్ 11న ముంబయిలో జరగనున్న రష్యన్–ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొననున్నారని తెలిపింది. ఇరు దేశాల పారిశ్రామికవేత్తల మధ్య సహకారం, రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్, డిజిటల్ టెక్నాలజీలు సంబంధాలను విస్తరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. దీనిని బిజినెస్ కౌన్సిల్ ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తోందని రాయబార కార్యాలయం పేర్కొంది. ఈ సమావేశాల వల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. నవంబర్ 12న ఇంటర్‌గవర్నమెంటల్ రష్యన్–ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్(%ూ జీఱఅంష్ట్రుఅఝతీ%)తో సమావేశం అవుతారని వెల్లడించింది. ఇందులో భాగంగా వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, సాంస్కృతిక సహకారానికి సంబంధించిన విషయాలపై చర్చలు జరుగుతాయని తెలిపింది. భారత పర్యటనలో భాగంగా రష్యా ఉప ప్రధాని ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోనూ పాల్గొంటారని రాయబార కార్యాలయం పేర్కొంది.



## చైనాలో ఇండొనేషియా నేత పర్యటన

బీజింగ్ : చైనా, ఇండోనేషియా సంబంధాల్లో కొత్త అధ్యాయం ఆరంభమవుతుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంతో శనివారం జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. వీరిరువురూ పలు అంశాలపై చర్చలు జరిపారు. అక్టోబరులో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సుబియాంతొ జరుపుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. స్వావలంబన, సంఘీభావం, సహకారం, పరస్పర సహకారం, సమాన అవకాశాలు కోసం ఇరు దేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ఇటీవలి కాలంలో ఇండోనేషియాలో సహజ వనరుల వెలికితీతో చైనా కంపెనీలు పాలు పంచుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతమవుతున్నాయని సుబియాంతో అన్నారు. మొత్తంగా ఆసియా ప్రాంత శాంతి, సుస్థిరతలకు, ప్రజల సంక్షేమానికి, ఇరు దేశాల ప్రజల పరస్పర లబ్ధికి కలిసి కృషి చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో సుబియాంటోకు జిన్‌పింగ్ స్వాగతం పలికారు. చర్చల అనంతరం ఇరు దేశాల అధికారులు పలు మెమమోరాండాలపై సంతకాలు చేశారు. సముద్ర జలాల భద్రత, జల వనరుల సహకారం వంటి అంశాలపై అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

శుక్రవారం చైనా చేరుకున్న సుబియాంటో చైనా ప్రధాని లీ కియాంగ్‌తో కూడా సమావేశమయ్యారు. ఇక్కడ నుండి ఆయన అమెరికా వెళ్లనున్నారు. అటుపై పెరూ, బ్రెజిల్, బ్రిటన్‌ల్లో కూడా పర్యటించనున్నారు.

## ఖలిస్తానీ తీవ్రవాది నిజ్జర్ సన్నిహితుడు అర్ష్ దల్లా అరెస్ట్



గతేడాది కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ తీవ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ సన్నిహిత అనుచరుడు అర్ష్ దల్లా అలియాస్ అర్ష్‌దీప్ సింగ్‌ను కెనడా పోలీసులు అరెస్ట్ చేశారు. భారత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ నేరగాళ్ల జాబితాలో అర్ష్ దల్లా పేరు కూడా ఉంది. అక్టోబరు చివరి వారంలో కెనడాలోని మిల్టన్ పట్టణంలో ఖలిస్తానీ తీవ్రవాదులు కాల్పులు జరిపిన ఘటన వెనుక అర్ష్ దల్లా ఉన్నాడని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. దానిపై ప్రస్తుతం హాల్టన్ రీజియనల్ పోలీస్ సర్వీసు దర్యాప్తు చేస్తోంది. అర్ష్ దల్లా అరెస్టు విషయంలో కెనడా, భారత నిఘా సంస్థలు సమన్వయంతో పనిచేసినట్టు తెలుస్తోంది. అర్ష్ దల్లా తన భార్యతో కలిసి దాదాపు గత నాలుగేళ్లుగా కెనడాలోనే ఉంటున్నాడు. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అనే తీవ్రవాద సంస్థకు గతంలో హర్దీప్‌సింగ్ నిజ్జర్ సారథ్యం వహించేవాడు. గత సంవత్సరం నిజ్జర్ హత్యకు గురయ్యాక.. ఆ సంస్థను అర్ష్ దల్లా లీడ్ చేస్తున్నాడని విచారణలో గుర్తించారు. ఈ ఏడాది సెప్టెంబరులో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కాంగ్రెస్ నేత బల్జిందర్ సింగ్ బల్లి హత్యకు గురయ్యారు. ఈ హత్యను చేయించింది తానేనని అప్పట్లో అర్ష్ దల్లా ప్రకటించుకున్నాడు. తన తల్లిని పోలీసులు కస్టడీలోకి తీసుకోవడానికి కారకుడు అయినందు

## బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదు



న్యూఢిల్లీ : బుల్డోజర్ల ద్వారా న్యాయాన్ని అందించడం ఏ నాగరిక న్యాయ వ్యవస్థకూ తెలియని విషయమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం అది ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. ఆస్తులను ధ్వంసం చేస్తామని బెదిరిస్తూ పౌరుల గొంతుకలను అణచివేయలేరని తెలిపింది. ఇలాంటి చర్యలను అనుమతిస్తే 300–ఎ కింద రాజ్యాంగం గుర్తించిన ఆస్తి హక్కు మృతప్రాయం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం చెప్పింది. ఈ నెల 6వ తేదీన ఇచ్చిన ఆదేశాలలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 2019లో రహదారి విస్తరణ పేరుతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ వ్యక్తి ఇంటిని కూల్చివేసింది. నోటీసు ఇవ్వకుండానే ప్రభుత్వం తన ఇంటిని ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ వ్యక్తికి నష్టపరిహారంగా ఇరవై ఐదు లక్షల రూపాయలు అందజేయాలని ఆదేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలు శనివారం మీడియాకు అందుబాటులోకి వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్య ఏకపక్షంగా ఉన్నదని, ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా అధికార దర్పంతో ప్రవర్తించారని, ఇలాంటి చర్యలకు చట్టపరంగా అనుమతి లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ చర్యపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ అధికారిని లేదా ఏ విభాగాన్ని అయినా ఇలాంటి చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడడానికి అనుమతిస్తే వారు కొందరిని లక్ష్యంగా చేసుకొని ప్రతీకారంతో ఆస్తులను కూల్చివేసే ప్రమాదం ఉన్నదని తెలిపింది. 'పౌరుల ఆస్తులు, ఇళ్లను ధ్వంసం చేస్తామని బెదిరించడం ద్వారా వారి గొంతుకలను అణచివేయలేరు. మానవులకు అంతిమంగా భద్రత కల్పించేది నివాసమే. ప్రజల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించడాన్ని, ఆక్రమణలను చట్టం నిస్సందేహంగా క్షమించదు. చట్టవిరుద్ధమైన ఆక్రమణల విషయంలో మున్సిపల్, పట్టణ ప్రణాళిక చట్టాలలో అనేక నిబంధనలు ఉన్నాయి' అని సుప్రీంకోర్టు తన ఆదేశాలలో వివరించింది.

## అమెరికా వ్యాప్తంగా ట్రంప్ వ్యతిరేక నిరసనలు




వాషింగ్టన్ : అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆదేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. న్యూయార్క్ నగరం నుంచి సియాటెల్ నగరం వరకూ దేశంలోని ప్రధాన నగరాల్లో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ట్రంప్‌పై తమ వ్యతిరేకతను వెల్లడించారు. పునరుత్పత్తి హక్కులకు వ్యతిరేకంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కార్మికుల హక్కులు, వలసవాదంపై ట్రంప్ విధానాలను ప్రజలు వ్యతిరేకించారు. శుక్ర, శనివారాల్లో ఈ నిరసనలు జరిగాయి. న్యూయార్క్ నగరంలో న్యాయవాద గ్రూపులు కూడా నిరసనల్లో పాల్గొన్నాయి. 'మహిళలు ఇంకా ఎంత కాలం స్వేచ్ఛ కోసం నిరీక్షించాలి', 'మేం వెనక్కి వెళ్లం' అనే ప్లకార్డులు ప్రదర్శించారు. వాషింగ్టన్ డిసిలో హెరిటేజ్ ఫౌండేషన్ బయట మహిళలు మార్చ్ నిర్వహించారు. 'నాకు స్వేచ్ఛ ఎక్కడుంది?, నాకు అవకాశం ఏది' అంటూ నినాదాలు చేశారు. సీటెల్‌లోని స్పేస్ నీడిల్ వెలుపల నిర్వహించిన నిరసనల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. 'యుద్ధం, అణిచివేత, మారణహోమానికి వ్యతిరేకంగా పోరాడండి' అని నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో కొంత మంది పాలస్తీనియన్లకు సంఘీభావంగా రెయిన్‌కోట్లు, కెఫియాలు ధరించారు. ఒరెగాన్‌లోని పోర్ట్‌ల్యాండ్‌లోని సిటీ హాల్ వెలుపల, పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లోనూ ఈ ట్రంప్ వ్యతిరేక నిరసనలు జరిగాయి. 'ట్రంప్ పాలనలో ఏమి జరుగుతుందో అని మేం భయపడుతున్నాం' అని తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధులను బలిగొన్న వారితో మోడీ జట్టు



ముంబయి : మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని బలిగొన్న వారితో బిజెపి నాయకులు ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శివసేన (యుటిబి) నేత సంజరు రౌత్, ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకులు సుప్రియా సూలే ఇతర కూటమి నేతలు ఆదివారం ముంబైలో ఈ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతోనూ, 'సేవ్ కానిస్టిట్యూషన్' సదస్సులోనూ ఖర్గే ప్రసంగించారు. 'ఏక్ హైన్‌తో సేఫ్ హై (ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం)' అన్న ప్రధాని మోడీ నినాదంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఏ నినాదం పనిచేస్తుందో నాకు తెలియదు.. మాకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తిని చంపిన వారితో మీరు కూడా ఉన్నారు' అని మహాత్మాగాంధీ హత్యను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. 'బాతేంగేతో కటేంగే' (విభజిస్తే నశించిపోతాం) అన్న ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ నినాదాన్ని ప్రస్తావిస్తూ%ౌ% దీని అర్థమేమిటని ఖర్గే ప్రశ్నించారు. 'ఎవరిని బెదిరించారు? ఏదైనా సమస్య ఉందా? నిజానికి దేశం ముప్పును ఎదుర్కొంటోంది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి, మోడీ, అమిత్‌షా నుంచి' అని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, కానీ వారు (బిజెపి) ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయాలనుకుంటున్నారని అన్నారు. దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీ సంక్షిప్త రాజ్యాంగ కాపీని తీసుకెళ్లడంపైనా బిజెపి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అలాంటి కాపీనే బహుమతిగా ప్రధాని మోడీ అందజేశారని గుర్తు చేశారు.

## ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలినాణ్యతలు పడిపోయాయి. శనివారం కూడా 'వెరీ పూర్' కేటగిరీ వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయి. ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో 349 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. దీంతో ఢిల్లీవాసులకు అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయి. ముక్కు కారడం, తుమ్ములు,

దగ్గు, శ్వాస సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు శ్వాస సమస్యలతో ఆసుపత్రుల్లో చేరికలు ఎక్కువవుతున్నాయని మేదాంత ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. ఇలాంటి సమయంలో పాఠశాలలను మూసివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యతలు తీవ్రంగా పడిపోయాయి. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం 315, అలీపూర్ 385, అరబిందో మార్గ్ 206, బురారి క్రాసింగ్ 356, ద్వారకా సెక్టార్ 367, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 338, లోధి రోడ్ 307, నజాఫ్‌గర్ 357, ఆర్‌కె పురం 371 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

## తల్లిదండ్రుల ఘర్షణ.. మృతి

### వీడియో గేమ్‌లో లీనమైన కుమారుడు..!

వాషింగ్టన్: తల్లిదండ్రులు గొడవపడి ఒకరిపైఒకరు దాడి చేసుకొని మృతి చెందినప్పటికీ పక్కగదిలో ఉన్న వారి 11 ఏండ్ల కుమారుడు వీడియో గేమ్ లో లీనమైన ఘటన అమెరికాలో జరిగింది. స్థానిక మీడియా ద్వారా ఈ ఘటన వెలుగుచూసింది. హాలోవీన్ వేడుకల సందర్భంగా.. గత నెల 31వ తేదీన వాషింగ్టన్‌లోని లాంగ్‌వ్యూలో నివాసముంటున్న జువాన్ ఆంటోనియో అల్వారాడో (38), సిసిలియా రోబుల్స్ (39) దంపతులు గొడవపడ్డారు. ఒకరిపైఒకరు దాడి చేసుకున్నారు. అయితే పక్కగదిలో ఉన్న వారి 11 ఏండ్ల బాలుడు మాత్రం వీడియో గేమ్‌లో లీనమయ్యాడు. చివరకు రక్తపు మడుగులో ఉన్న తల్లిదండ్రులను చూసిన ఆ బాలుడు 911కి ఎమర్జెన్సీ కాల్ చేసి విషయాన్ని పోలీసులకు చెప్పినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాల సమీపంలో కత్తితోపాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ కలహాల కారణంగానే దంపతులిద్దరూ గొడవకు దిగి ఒకరినొకరు దాడి చేసుకొని ఉండొచ్చని భావిస్తున్నారు. దంపతుల మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : దేశ 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని అశోక్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో సంజీవ్ ఖన్నా కీలక తీర్పులిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా తదితరులు హాజరయ్యారు. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో కొత్త సీజేఐ బాధ్యతలు స్వీకరించారు. 2025 మే రెండో వారం వరకూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా వ్యవహరిస్తారు. ఖన్నా కుటుంబం నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వారిలో సంజీవ్ ఖన్నా మూడో వ్యక్తి. ఆయన తండ్రి దేవీరాజ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నాకు సమీప బంధువు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు చారిత్రక తీర్పులు ఇచ్చిన వారిలో ఒకరు. ఇవిఎంలకు సంబంధించిన తీర్పుతోపాటు ఎన్నికల బాండ్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చారు.

## లెబనాన్, గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు



గాజాస్ట్రిప్ : లెబనాన్, ఉత్తర గాజా స్ట్రిప్‌లపై ఆదివారం ఇజ్రాయిల్ నరమేధం కొనసాగించింది. ఈ దాడుల కారణంగా గాజాస్ట్రిప్‌ల్లో 13 మంది చిన్నారులతో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. లెబనాన్‌లో మరో 20 మంది మరణించారు. లెబనాన్‌లో తూర్పు బెకా లోయలోని బాల్‌బెక్ సమీప ప్రాంతంపైన, బీరూట్‌కు ఉత్తరాన ఉన్న అల్మాట్ గ్రామంపైన ఇజ్రాయిల్ ఆదివారం వైమానిక దాడికి పాల్పడింది. ఈ దాడుల్లో 20 మంది మరణించారని, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడుల గురించి ఇజ్రాయిల్ ఇప్పటి వరకూ స్పందించలేదు. ఉత్తర గాజా జబాలియా పట్టణంలోని శరణార్థుల శిబిరంపైన, ఒక నివాస గృహంపైన ఆదివారం ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, మరో 30 మంది గాయపడ్డారు. మృతుల్లో 13 మంది చిన్నారులు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. శరణార్థుల శిబిరం వద్ద 25 మంది మరణించారని, ఈ ప్రాంతంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా నగరంలోని అల్ అహ్లీ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఫాడెల్ నయీమ్ తెలిపారు. నివాస గృహంపై చేసిన దాడిలో హమాస్ ప్రభుత్వంలోని మంత్రి వేల్ అల్–ఖౌర్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. ఈ విషయాన్ని పాలస్తీనా పౌర రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉగ్రవాదులను ఏరివేసే లక్ష్యంతోనే ఈ దాడులు చేశామని చెబుతున్న ఇజ్రాయిల్%ౌ% చిన్నారులు, మహిళలే అధిక సంఖ్యలో మరణించడంపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.



# చక్కని ఆరోగ్యం



## రాత్రిపూట నీళ్లతో ఈ పదార్థాన్ని తాగితే మధుమేహం దరిచేరదు..!

మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే, మీరు రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకుంటే, తినడం మరియు త్రాగడం గురించి నిరంతరం ఒత్తిడికి గురవుతారు డైట్ మరియు ఎక్సర్‌సైజ్ రెండింటిపైనా శ్రద్ధ వహించాలి. లవంగం ఆయుర్వేద మూలిక అయిన మధుమేహంలో రక్తంలో చక్కెర స్థాయి నిరంతరం ఎక్కువగా ఉంటే లవంగం నీటిని నివారణగా ఉపయోగించాలి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం అనేది ఒక తాపజనక వ్యాధి. రాత్రిపూట లవంగం నీరు త్రాగడం వల్ల మధుమేహం కారణంగా అధిక శరీర బరువు తగ్గుతుంది, ఈ సందర్భంలో, లవంగం నీటిని రాత్రిపూట త్రాగడం వల్ల జీవక్రియ పెరుగుతుంది మరియు కొవ్వు వేగంగా కరిగిపోతుంది. దీనివల్ల బరువు తగ్గడంతోపాటు మధుమేహం అదుపులో ఉంటుంది. లవంగాలలో యాంటీ బాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. డయాబెటిక్ పేషెంట్లలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది, దీని వలన వారు చాలా త్వరగా జబ్బు పడటం మొదలు పెడతారు లవంగం నీరు తాగడం వల్ల సహజంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతిరోజూ రాత్రిపూట లవంగం నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఇది కడుపు ఉబ్బరం, మలబద్ధకం, హైపర్‌యాసిడిటీ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. డయాబెటిక్ పేషెంట్లలో ఈ జీర్ణ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి.



## నిద్రపోతున్నప్పుడు కాళ్లలో నరాలు లాగుతున్నాయా?

శరీరంలో సోడియం, పొటాషియం లేదా కాల్షియం లోపం, హిమోగ్లోబిన్ లేదా శరీరంలో డీహైడ్రేషన్ ఏర్పడినప్పుడు అనారోగ్య సిరలు ఏర్పడతాయి. దీన్ని ఎలా పరిష్కరించాలో ఇక్కడ ఉంది. కాళ్లను సున్నితంగా సాగదీసి మడవండి: నిద్రపోతున్నప్పుడు హఠాత్తుగా కాళ్లలోని నరాలు బిగుతుగా మారితే ప్రభావితమైన కాళ్లను మెల్లగా చాచి మడవండి. ఇలా చేయడం వల్ల మీ కాళ్లలోని నరాలు రిలాక్స్ అవుతాయి మరియు నొప్పి తగ్గుతుంది. వేడి లేదా చల్లటి మసాజ్: రాత్రి సమయంలో కాళ్లు లాగినప్పుడు నొప్పిగా ఉంటుంది. అప్పుడు, ప్రభావిత ప్రాంతాలను వేడి లేదా ఐస్ ప్యాక్‌లతో మసాజ్ చేయండి. ఇది వాపు మరియు నొప్పిని తగ్గిస్తుంది. దీని కోసం మీరు వేడి నీటి సంచిని ఉపయోగించవచ్చు. వ్యాయామం: రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకోకండి, కాసేపు నడవడం లేదా మీ కాళ్లను సాగదీయడం లేదా మడతపెట్టడం ద్వారా వ్యాయామం చేయండి.

ఇది రాత్రిపూట మీ నరాలకు విశ్రాంతినిస్తుంది మరియు మీకు ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. నీరు: సాధారణంగా శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు వెరికోస్ వెయిన్స్ వస్తాయి. కాబట్టి, నిద్రపోయే ముందు పుష్కలంగా నీరు త్రాగాలి. దాహంతో నిద్ర పోకండి. వారానికోసారి మంచినీళ్లు తాగడం వల్ల కూడా మేలు జరుగుతుంది. ఎలివేట్: నిద్రపోతున్నప్పుడు వీలైనంత సూటిగా పడుకోవద్దు. ఇది కాలులోని నరాలను లాగుతుంది. కాబట్టి, మీ కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచడం వల్ల నరాలు విశ్రాంతి పొందుతాయి

## విటమిన్ డి లోపం ఉందని తెలిపే సంకేతాలు



మన శరీరం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్ డి అవసరం. ఇది రక్తంలో కాల్షియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఎముకల నిర్మాణం మరియు కణజాల ఆరోగ్యానికి కాల్షియం మరియు భాస్వరం యొక్క శోషణకు సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు, ఇది మన శరీరంలోని నాడీ వ్యవస్థ, రోగనిరోధక వ్యవస్థ, కండరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి దోహదపడుతుంది. మన శరీరంలో విటమిన్ డి లోపిస్తే, మన రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది నిరాశ మరియు ఆందోళన వంటి అనేక లక్షణాలను ఇస్తుంది. మీ శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉందని సూచించే సాధారణ లక్షణాలు మరియు సంకేతాలు ఇక్కడ ఉన్నాయి. తరచుగా వచ్చే వ్యాధులు: విటమిన్ డి లోపం ఉన్నవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటుంది. మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతుంటే, చిన్నపాటి ఇన్‌ఫెక్షన్‌లతో అనారోగ్యానికి గురవుతుంటే, మీ శరీరంలో విటమిన్ డి లోపం ఉందని అర్థం. విటమిన్ డి లోపం వల్ల కూడా కొందరికి తరచుగా జ్వరం వస్తుంది. అలసట: విటమిన్ డి లోపం అలసట మరియు అలసట వంటి లక్షణాలను కలిగిస్తుంది. విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకునేవారిలో అలసట తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి. డిప్రెషన్ మరియు ఆందోళన: విటమిన్ డి లోపాన్ని తగ్గించడం లేదా విటమిన్ డి సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల డిప్రెషన్ తగ్గుతుందా అనే దానిపై పరిశోధన కొనసాగుతోంది. విటమిన్ డి లోపం ఉన్నవారిలో డిప్రెషన్ ఎక్కువగా ఉన్నట్లు అనేక అధ్యయనాలు కనుగొన్నాయి. వెన్నునొప్పి: తగ్గిన కండరాల బలం మీ వెనుక మరియు మెడ కండరాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది వెన్నునొప్పికి దారి తీస్తుంది. విటమిన్ డి సరైన కండరాల పనితీరుకు అవసరం. విటమిన్ డి లోపం ఉన్నవారిలో బలహీనత, నొప్పి, కండరాల ఒత్తిడి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాల్షియం శోషణకు మరియు బలమైన, దృఢమైన ఎముకలను నిర్వహించడానికి విటమిన్ డి అవసరం. విటమిన్ డి లోపం వల్ల ఎముకలు మృదువుగా ఉంటాయి. దీనివల్ల ఎముకల సాంద్రత తగ్గుతుంది. బోలు ఎముకల వ్యాధి మరియు ఎముక పగుళ్లు పెరిగే ప్రమాదం. కొత్త జుట్టు పెరుగుదలతో సహా జుట్టు ఆరోగ్యంలో విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి లోపం జుట్టు పెరుగుదలను తగ్గిస్తుంది. ఇది జుట్టు రాలడానికి కూడా కారణమవుతుంది. విటమిన్ డి లోపం వల్ల బరువు పెరుగుతారు. ఊబకాయం ఉన్న వ్యక్తులు, అదనపు కొవ్వు కణాలు కలిగి ఉండటం కూడా విటమిన్ డి లోపానికి సూచన. కొవ్వు కణాలు విటమిన్లను నిల్వ చేస్తాయి. అయినప్పటికీ, విటమిన్లు రక్తప్రవాహంలోకి తగినంతగా విడుదల చేయబడవు. శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మచ్చ కూడా ఆలస్యంగా విటమిన్ డి లోపాన్ని సూచిస్తుంది.

విటమిన్ డి గాయం నయం ప్రక్రియలో కొత్త చర్మం ఏర్పడటానికి అవసరమైన సమ్మేళనాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో మరియు ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడడంలో విటమిన్ డి పాత్ర పోషిస్తుంది. విటమిన్ డి చర్మం యొక్క రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. తామర చర్మం యొక్క వాపు, చికాకు మరియు వాపుకు కారణమవుతుంది. విటమిన్ డి మన శరీరంలోని ఎముకలు, కండరాలు, నరాలు మరియు రోగనిరోధక వ్యవస్థకు మేలు చేసే ముఖ్యమైన పోషకం. మీ శరీరంలో పై సంకేతాలు లేదా లక్షణాలు ఏవైనా ఉంటే, నిపుణుడిని సంప్రదించి విటమిన్ డి పరీక్ష చేయించుకోండి.

## పళ్ళు తోముకునే ముందు

### నీరు త్రాగడం ఆరోగ్యమేనా!

సాధారణంగా మనమందరం ఉదయాన్నే ఇంటి పని ముగించుకుని, బ్రష్ చేసి, అల్పాహారం తీసుకున్న తర్వాత నిద్రలేస్తాము. కానీ కొందరు మాత్రం ఉదయం లేవగానే ఒకటి రెండు గ్లాసుల నీళ్లు తాగుతుంటారు. కాబట్టి మీరు పళ్ళు తోమకుండా నీరు త్రాగితే ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? రోజూ బ్రష్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. పళ్లు తోముకోవడం వల్ల మన నోరు శుభ్రంగా ఉంటుంది. ఉదయాన్నే కాదు, రాత్రి పడుకునే ముందు కూడా బ్రష్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవడం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చు. కానీ మనలో చాలామంది పళ్ళు తోముకునే ముందు. అంటే ఖాళీ కడుపుతో నీళ్లు తాగడం. ఇది చాలా మంచి పద్ధతి అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీరు తాగడం వల్ల మీ శరీరంపై సానుకూల ప్రభావం చూపుతుంది. చాలా మంది ఉదయాన్నే ఇంటి పనులు ముగించుకుని పళ్లు తోముకుని టీ, కాఫీలు తాగుతూ ఉంటారు. చాలా మంది రోజువారీ జీవితం ఇలాగే ఉంటుంది. కానీ కొందరు మాత్రం పళ్లు తోముకునే ముందు టీ లేదా కాఫీ తాగి రోజును ప్రారంభిస్తారు. కానీ అది మీ ఆరోగ్యానికి మంచిది కాదు. టీ, కాఫీలు తాగి పళ్లు తోమకుండా తింటే దంతాల ఎనామిల్ చెడిపోతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఏ కారణం చేతనైనా పళ్ళు తోమకుండా కాఫీ, టీలతో కూడిన ఆహారం తీసుకోకండి. కానీ మీరు ఒక గ్లాసు లేదా రెండు గ్లాసుల నీరు మాత్రమే త్రాగవచ్చు. దీని వల్ల మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. ఉదయాన్నే పళ్లు తోముకునే ముందు ఎలాంటి ఆహారం లేదా పానీయాలు తీసుకోకూడదనేది నిజం. కానీ పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో ఇప్పుడు చూద్దాం. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. పళ్ళు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయని మీకు తెలుసా? నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా, ఈ అభ్యాసం కొన్ని రకాల ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తుందని చెప్పబడింది. ఉదయం పళ్లు తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. దీంతో మీ చర్మం మెరుస్తుంది. కాబట్టి పళ్లు తోముకునే ముందు నీళ్లు ఎక్కువగా తాగవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మందికి మలబద్ధకం, ఊబకాయం, మలబద్ధకం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయి. అయితే పొద్దున్నే పళ్లు తోముకునే ముందు వేడినీళ్లు తాగితే ఎన్నో లాభాలున్నాయి. ఇది మీ నోటిని శుభ్రంగా ఉంచుతుంది. పళ్లు తోమకుండా నీళ్లు తాగితే నోటిలోకి బ్యాక్టీరియా వచ్చే అవకాశం ఉండదు. మరియు బ్యాక్టీరియా మీ దంతాల మీద నిర్మించదు. ఈ అభ్యాసం దంత క్షయం నుండి మిమ్మల్ని కాపాడుతుంది. కొందరికి నోటి దుర్వాసన ఉంటుంది. అలాంటి వారు నలుగురి మధ్య మాట్లాడేందుకు కూడా సిగ్గుపడతారు. ఈ రకమైన నోటి దుర్వాసన సమస్యతో బాధపడేవారికి పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగడం మంచిది. ఇది నోటి దుర్వాసనను చాలా వరకు తగ్గిస్తుంది. కొందరికి నోరు ఎప్పుడూ పొడిబారుతుంది. ఎందుకంటే నోటిలో లాలాజలం స్రవించదు. కానీ నోరు పొడిబారడం వల్ల నోటి దుర్వాసన వస్తుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే నిద్రలేచి పళ్లు తోముకోకుండా ఒక గ్లాసు వేడినీళ్లు తాగితే నోటి దుర్వాసన పూర్తిగా పోతుంది. కొన్ని అలవాట్లు ఆసుపత్రికి వెళ్లకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కాబట్టి ఉదయం పళ్లు తోముకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగండి. అలాగే వాకింగ్, జాగింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయాలి. ఈ పద్ధతులు మీ శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. పళ్లు తోమకుండా నీళ్లు తాగాలని అనిపించకపోతే ముందుగా ఆయిల్ పుల్లింగ్ చేసి తర్వాత నీళ్లు తాగండి. ఈ ఆయిల్ పుల్లింగ్ దంతాల సున్నితత్వం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే నోటిలోని చెడు బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయి నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇది మీ దంతాల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను మీ నోటిలో వేసి మీ దంతాల మీద రుద్దండి. అయితే వెంటనే ఉమ్మి వేయకూడదు.



## అధిక ప్రోటీన్ కోసం తప్పకుండా తినండి.!





శరీరాన్ని ఆరోగ్యంగా మరియు చురుకుగా ఉంచడానికి, ఇతర పోషకాలతో పాటు ప్రోటీన్ కూడా అవసరం. దీని లోపం వల్ల అలసట, బలహీనత, జుట్టు రాలడం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, విపరీతమైన ఆకలి, చర్మం పొడిబారడం మొదలైన లక్షణాలు శరీరంలో ఎప్పటికప్పుడు కనిపించడం ప్రారంభిస్తాయి. శాకాహారులు ప్రోటీన్ లోపంతో బాధపడే అవకాశం ఉంది.

ఎందుకంటే మాంసాహారులు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరుగా పరిగణించబడతారు. అటువంటి పరిస్థితిలో, శాఖాహారులు వారి ఆహారంలో చీజ్ మరియు టోఫును చేర్చుకోవడం మంచిది. తోపులో పోషకాలు: 100 గ్రాముల టోఫులో దాదాపు ఎనిమిది గ్రాముల ప్రోటీన్లు ఉంటాయని, అలాగే 100 గ్రాముల టోఫులో 65 కేలరీలు మాత్రమే ఉంటాయని డాక్టర్ అమిత్ కుమార్ చెప్పారు. టోఫులో ఉండే సూక్ష్మపోషకాల గురించి మాట్లాడితే, 100 గ్రాముల టోఫులో 7mg సోడియం, 121 mg పొటాషియం మరియు 0.3 గ్రా ఫైబర్ ఉన్నాయి. దీనితో పాటు, ఇందులో 35 శాతం కాల్షియం, 30 శాతం ఐరన్ మరియు 7 శాతం మెగ్నీషియం కూడా ఉన్నాయి. టోఫు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు- టోఫుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెకు మేలు జరుగుతుందని, ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో టోఫు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది, ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. టోఫు తీసుకోవడం కూడా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇందులోని తక్కువ క్యాలరీ కంటెంట్ మరియు అధిక ప్రొటీన్ బరువు తగ్గడానికి ఆదర్శవంతమైన ఎంపిక. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో టోఫు సహాయపడుతుంది,

ఇది బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టోఫు యొక్క ఇతర ప్రయోజనాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం మరియు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను సులభతరం చేస్తుంది, అయితే ఇందులోని పోషకాలు మెదడు పనితీరును ఉత్తేజపరిచేందుకు సహాయపడతాయి.

## గర్భిణీలు తప్పకుండా

### తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు



మామూలుగా స్త్రీలు గర్భిణిగా ఉన్నప్పుడు ఎన్నో రకాల జాగ్రత్తలు పాటించాలని వైద్యులు చెబుతూ ఉంటారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు కచ్చితంగా తీసుకోవాలని మరికొన్ని తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. మరి గర్భిణీ స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. గర్భధారణ సమయంలో స్త్రీల శరీరానికి జింక్ ఎంతో అవసరమైన ఖనిజాలలో ఒకటి. జింక్ తల్లి, పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి చాలా చాలా అవసరం. ఇవి శిశువు శారీరక ఎదుగుదలకు, మెదడు ఆరోగ్యానికి ఎంతో అవసరం. గర్భధారణ సమయంలో రోజుకు జింక్ ను 12 మి.గ్రా తీసుకోవాలట. రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, నరాల పనితీరు, జీవక్రియ రేటును పెంచడానికి జింక్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినాలని చెబుతున్నారు. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, జీవక్రియకు జింక్ అవసరం. జింక్ మహిళల్లో హార్మోన్ల ఉత్పత్తి, సెల్యులార్ పెరుగుదల అవసరాలకు కూడా సహాయపడుతుందట. చిక్కుళ్లు జింక్ కు మంచి మూలం. వేరుశెనగ, కాయ ధాన్యాలు, బీన్స్ మొదలైన వాటిలో గర్భిణులకు రోజుకు సరిపడా జింక్ ఉంటుంది. కాబట్టి వీటిని గర్భిణులు ఖచ్చితంగా డైట్ లో చేర్చుకోవాలని చెబుతున్నారు. అలాగే బాదం జీడిపప్పు వంటివి కూడా ఆహారంలో తప్పకుండా చేర్చుకోవాలని చెబుతున్నారు. ఇవి కూడా మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అలాగే మీ బిడ్డ ఎదుగుదలకు సహాయపడతాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు కూడా గర్భిణులకు ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. వీటిని కూడా గర్భిణులు తమ ఆహారంలో చేర్చొచ్చు. ఇవి తల్లీ, బిడ్డను ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. గర్భిణులు రోజుకు ఒక గుడ్డైనా ఖచ్చితంగా తినాలి. గుడ్లు పోషకాల భాండాగారం. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ డి, విటమిన్ ఇ లు ఉంటాయి. గుడ్లలో కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఇనుము కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పెద్ద గుడ్డులో 5 శాతం జింక్ ఉంటుంది. గర్భిణులు ఖచ్చితంగా తీసుకోవాల్సిన వాటిలో పాలు, పాల ఉత్పత్తులు కూడా ఉన్నాయి. జింక్ ఎక్కువగా ఉండే ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందట. అలాగే స్త్రీలు తప్పకుండా తినాల్సిన ఆహార పదార్థాలలో చికెన్ అలాగే బంగాళదుంప లు కూడా ఒక్కటి. వీటిలో జింకు పుష్కలంగా ఉంటుంది.

# సినిమా



## రామ్ గోపాల్ వర్మ మేనకోడలు పెళ్లిలో సందడి చేసిన విజయ్ దేవరకొండ, రష్మిక

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ మేనకోడలు పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వర్మ మేనకోడలు సినీ నిర్మాత, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రావ్య వర్మ, బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్‌ల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ రిసార్ట్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, పలువురు సినీ ప్రముఖులు వచ్చి సందడి చేశారు. ఇక ఇదే వేడుకకు విజయ్ దేవరకొండ అతడి ఫ్యామిలీతో రాగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పెళ్లికి వచ్చి సందడి చేసింది. ఇంకా వీరే కాకుండా.. కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్, కీర్తి సురేష్, వంశీ పైడిపల్లి, యాంకర్ సుమ తదితరులు హాజరయ్యారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కాగా సెలబ్రిటీ ఫ్యాషన్ డిజైనర్ గా శ్రావ్య వర్మకు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు ఉంది. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండతో పాటు అక్కినేని నాగార్జున, పంజా వైష్ణవ్ తేజ్, విక్రమ్ తదితర హీరోలకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహారించింది శ్రావ్య వర్మ.

## 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్‌కి డేట్ ఫిక్సయింది

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కింగ్ నాగార్జున నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో రష్మిక మందన్న కూడా కీలక పాత్రలో నటిస్తోంది. మూడు పాత్రలను వేర్వేరు వీడియోలు, పోస్టర్ల ద్వారా మేకర్స్ పరిచయం చేశారు. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న క్యారెక్టర్ బ్యాక్ డ్రాప్స్‌ని క్రియేటివ్‌గా ప్రజెంట్ చేసిన దీపావళి స్పెషల్ పోస్టర్ ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదల చేయబోతున్నట్లుగా తెలుపుతూ.. ఆ విడుదలకు సంబంధించిన తేదీని కూడా మేకర్స్ రివీల్ చేశారు. శేఖర్ కమ్ముల 'కుబేర'లో రష్మిక సరికొత్త స్పార్క్‌ని చూడటానికి గెట్ రెడీ అన్నట్లుగా ఓ పోస్టర్ వదిలారు. ఈ కొత్త పోస్టర్‌లో ముంబై మహాసముద్రం బ్యాక్ డ్రాప్‌లో అందమైన చిరునవ్వుతో రష్మిక కనిపించారు. సింపుల్ అండ్ గ్రౌండెడ్ లైఫ్ గడుపుతుందని ఆమె లుక్ సూచిస్తుంది. ప్రతి పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈ నెల 15న 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు రెడీ అయినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %ుూ్రా%, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు హై బడ్జెట్, అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జిమ్ సర్భ్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్ తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో రూపొందిస్తున్నారు.




## డ్యాన్సింగ్ క్వీన్ వచ్చేసింది

### 'పుష్ప 2' నుంచి శ్రీలీల ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'పుష్ప ది రూల్' ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ తప్ప మిగతా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ స్పెషల్ సాంగ్ షూట్ కూడా అయిపోయినట్లు తెలుస్తుంది. టాలీవుడ్ నటి శ్రీలీలను ఈ సాంగ్ కోసం తీసుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇదే వార్త ఇప్పుడు నిజం అయ్యింది. పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేస్తుంది శ్రీలీల. తాజాగా ఈ మూవీలో శ్రీలీల స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు కొత్త పోస్టర్‌ను వదిలారు మేకర్స్. కిస్సిక్ అనే స్పెషల్ సాంగ్‌లో శ్రీలీల చేయబోతుండగా.. థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారెంటీ అని తెలుస్తుంది.




## పవన్ ఫ్యాన్స్‌కి బిగ్ సర్ప్రైజ్.. ఓజీ అప్డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పూర్తిగా పాలిటిక్స్‌లోకి ఎంటర్ కావడంతో ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఆలస్యం అవుతూ వస్తున్నాయి. కాగా ఆయన 2020లో 'హరిహర వీరమల్లు', 2021లో 'ఉస్తాద్ భగత్ సింగ్', 2022లో 'ఓజీ' సినిమాలు ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాల రిలీజ్ కాస్త ఆలస్యమైనా.. ప్రారంభించిన వరుసలోనే రిలీజ్ ఉంటుందనుకున్నారు. కానీ.. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. దీంతో కొంతమంది పవన్ ఫ్యాన్స్ కూడా సంతోష పడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. పవన్ కళ్యాణ్-సుజీత్ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'ఓజీ'. ఇది పవన్ సైన్ చేసిన ఆఖరి సినిమా అయినా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటూ దూసుకుపోతుంది. ఇక అన్నిటికంటే ముందే స్టార్ట్ అయినా 'హరిహర వీరమల్లు' కాస్త నిదానంగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో 'హరిహర వీరమల్లు' కన్నా ముందే 'ఓజీ'ని రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్ సుజీత్ పై ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు పీకే ఫ్యాన్స్. దీంతో మేమంతా 'ఓజీ' కోసమే వెయిట్ చేస్తున్నామని చెబుతున్నారు. ఇక 'హరిహర వీరమల్లు' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. తొలుత ఈ చిత్రానికి క్రిష్ దర్శకుడిగా 60 శాతానికి పైగా సినిమాను పూర్తి చేయగా ఆయన పర్యవేక్షణలో నిర్మాత రత్నం కుమారుడు , డైరెక్టర్ జ్యోతి కృష్ణ మిగతా షూటింగ్‌ను పూర్తి చేయనున్నాడు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, విక్రమ్‌సింగ్ విర్క్, నోర ఫతేహి, నర్గీస్ ఫక్రీ, సచిన్ ఖేడ్కర్, జిషుసేన్ గుప్తా. దాలిప్ తాహిల్ కీలక పాత్రధారులు. ఎ.దయాకరరావు, ఏ.ఎం రత్నం సంయుక్తంగా మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' సినిమాను ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ మరియు కన్నడ భాషల్లో మార్చి విడుదలపై అనుమానం నెలకొంది. ఇక 'ఉస్తాద్ భగత్ సింగ్' మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది.

## విడుదల తేదీ ప్రకటించిన వివేక్ అగ్నిహొత్రి 'ది ఢిల్లీ ఫైల్స్'




'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాతో సంచలన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహొత్రి. ఈ కశ్మీర్ పండిట్‌ల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందుకోవడమే కాకుండా విమర్శల పాలు కూడా అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం వివేక్ అగ్నిహొత్రి దర్శకత్వంలో వచ్చిన మరో చిత్రం ది వాక్సిన్ వార్. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టార్ అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం చాలా రోజుల తర్వాత మరో సినిమాను ప్రకటించాడు వివేక్. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ది ఢిల్లీ ఫైల్స్'. 'ది బెంగాల్ ఛాప్టర్' అనేది ఉపశీర్షిక. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాపై నెటిజన్లు ప్రాపగండా మూవీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలక్షన్ ప్లాన్ అని కామెంట్లు చేస్తున్నాయి.

# లండన్ తర్వాత ముంబైలోనే ట్రాఫిక్



**ముంబై :** కాలం మారుతున్న కొద్దీ పట్టణాలు, నగరాల జనాభా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారంతో పాటు ఇతర అవసరాకలు ఎక్కువ శాతం మంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఏర్పరుచుకోవడంతో ఇక్కడి జనాభా పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో రోడ్డు పై ప్రయాణించాలంటే ట్రాపిక్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా గ్రేటర్ నగరాల్లో ఉదయం, సాయంత్రం కార్యాలయాకు వెళ్లాలంటే నరకంగా మారుతుంది. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్లన్నీ ఖాళీ లేకుండా కనిపిస్తాయి. ఈ నేప్యంలో టామ్ టామ్ అనే సంస్థ ట్రాఫిక్ ఎక్కుగా ఉన్న నగరాలు ఏవో గుర్తించింది. ఈ సంస్థ చెప్పిన ప్రకారం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాలు ఏవో తెలుసుకుందాం..ప్రపంచ వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు అభివృద్ధి దిశలో పయనించినప్పుడు ట్రాఫిక్ కూడా పెరుగుతంది. వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు సిటీలోకి వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఉండడంతో జనాభా పెరిగిపోయి ట్రాఫిక్ పెరిగిపోతుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ పరిస్థితిని గమనించి టామ్ టామ్ అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాలు ఏవో తెలిపింది. ఈ సంస్థ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరంగా లండన్ గా గుర్తించారు. ఇక్కడ అత్యంత ఎక్కువ సమయంల ట్రాఫిక్ లోనే గడపాల్సి వస్తుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 37 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది. అయితే భారత్ లో ఏ నగరాల్లో ఎంత ట్రాఫిక్ ఉందంటే?భారతదేశంలో అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో ముంబయ్ ఒకటి. భారతదేశ ఆర్థిక నగరంగా పిలవబడే ముంబయ్ కు రాకపోకలు సాగించేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దీంతో ఇక్కడ ట్రాఫిక్ ఏర్పడుతుంది. ముంబయ్ లో 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 21 మినిట్స్ 20 సెకండ్స్ సమయం పడుతుంది. దీంతో అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాల్లో లండన్ 4వ స్థానంలో నిలిచింది.దేశంలో ముంబయ్ తరువాత అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉండే నగరం న్యూ ఢిల్లీగా పేరు తెచ్చుకుంది. దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలలో కార్యాలయాలకు సంబంధించిన పనులు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఉదయం ట్రాఫిక్ తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో న్యూఢిల్లీలో 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 21 నిమిషాల 40 సెకండ్స్ పడుతుంది. దీంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో న్యూఢిల్లీ మూడో స్థానంలో నిలిచింది.ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో మహారాష్ట్రంలోని పూణె ఉంది. పారిశ్రామిక నగరంగా గుర్తింపు ఉన్న ఇక్కడ రోజురోజుకు జనాభా పెరిగిపోతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ కూడా విపరీతంగా మారుతంది. దీంతో పూణె నగరంలో ప్రయాణం చేయడం కష్టతంగా మారు తుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 27 నిమిషాల 50 సెకండ్స్ సమయం పడుతుంది.ఇక అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉన్న నగరంగా బెంగుళూరు నిలిచింది. ఇది దేశంలో నెంబర్ వన్ స్థానంలో.. ప్రపంచంలో 4వ స్థానంలో నిలిచించి. కార్పొరేట్ నగరంగా పేరున్న బెంగుళూరులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 28 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది

# దోపిడీదారుల భరతం పడతా

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్-జేఎంఎం కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు దోచుకున్నారని, వారి వద్ద కుప్పలుతెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయని చెప్పారు. ఈ దోచుకున్న సొమ్మంతా ప్రజల సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తామని, అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తామనని హామీ ఇచ్చారు. ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొకారోలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, ప్రజల ఉత్సాహం చూస్తుంటే జారా?ండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని తాను భరోసాగా చెబుతున్నానని అన్నారు.



**కలిసి ఉంటేనే...**

కాంగ్రెస్-జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోందని, ఉపకులాలను ఉసిగొలుపుతోందని మోదీ ఆరోపించారు. ఛోటానగర్ ప్రాంతంలో 125 ఓబీసీ ఉప కులాలు ఉన్నాయన్నారు. అంతా కలిసి ఉంటేనే అందరికీ క్షేమమని అన్నారు. 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సోనియాగాంధీ దీనికి సారథ్యం వహించారని గుర్తుచేస్తూ, పదేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 80,000 కోట్లు జారా?ండ్‌కు కేటాయించిందని చెప్పారు. 2014లో మోదీకి కేంద్రంలో సేవ చేసే అవకాశం ఇచ్చిన తర్వాత గత పదేళ్లలో జారా?ండ్‌కు రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. జారా?ండ్‌ను తామే ఏర్పాటు చేశామని, ఎక్కువ నిధులిచ్చాయమని, జారా?ండ్ అభివృద్ధి బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని చెప్పారు.

**ఒక్క బటన్ నొక్కితే చాలు...**

ప్రజల సొమ్ము ప్రజలకే ఖర్చుపెట్టాలని, అతి ప్రజల హక్కు అని, వారికి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన హక్కు అని మోదీ అన్నారు. గతంలో కేంద్రం పంపిన నిధులు దారిమళ్లడం, అవినీతి చోటుచేసుకోవడం జరిగేదని, లూటీలు చేసే వాళ్లు ప్రతిచోట ఉన్నారని చెప్పారు. దీనిని అడ్డుకునేందుకే టెక్నాలజీని తెచ్చామని, ఢిల్లీలో ఒక బటన్ నొక్కితే నిధులు లబ్ధిదారుల ఫోన్లకు నేరుగా జమ అవుతాయని చెప్పారు. అధునాతన బొకారో రైల్వే స్టేషన్?ను త్వరలోనే ప్రజలు చూస్తారని అన్నారు. కాగా, ర్యాలీ అనంతరం 5.30 గంటలకు ఓటీసీ గ్రౌండ్ నుంచి న్యూ మార్కెట్ చౌక్ వరకూ జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటున్నారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20న జరుగనున్నారు. నవంబర్ 23న కౌంటింగ్ జరుగుతుంది.

# అరిజోనాలో ట్రంప్ హవా..
# ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ జయభేరి

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ రికార్డు విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆదేశ 132 ఏండ్ల చరిత్రలో నాలుగేండ్ల విరామం తర్వాత తిరిగి ప్రెసిడెంట్ కాబోతున్న రెండో వ్యక్తిగా ఇప్పటికే చరిత్ర సృష్టించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలోకి దిగిన ట్రంప్ చివరి లెక్కింపు జరిగిన అరిజోనా రాష్ట్రంలోనూ పైచేయి సాధించారు. అంతేకాదు ఏకంగా ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ ఆయన జయభేరి మోగించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో చివరి ఫలితం కూడా ట్రంప్ వశమైంది. గ్రాండ్ కానియన్ స్టేట్ అయిన అరిజోనాలో 11 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా ట్రంప్ కైవసం చేసకున్నారు. దాంతో, అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లు కొల్లగొట్టగా.. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లకే పరిమితం అయింది. ఈసారి అంచనాలకు మించి స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ హవా కొనసాగింది. ఈ స్టేట్స్‌లో ప్రధానమైన పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్‌తో గెలుపొంది ఇప్పటికే స్పష్టమైన ఆధిక్యం సాధించిన ట్రంప్ అరిజోనాలోనూ విజయంతో తన ప్రాబల్యాన్ని చాటారు.



**20న ప్రమాణ స్వీకారం**

అమెరికాకు రెండో దఫా అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌లో ఆయన యూఎస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 2016లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించారు. అయితే.. నాలుగేండ్ల తర్వాత డెమోక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన ట్రంప్ ఈసారి ప్రచారంలో దూకుడు కొనసాగించారు. బైడెన్ వైదొలగడంతో రేసులోకి వచ్చిన కమలా హ్యారిస్‌కు దీటుగా ప్రసంగాలు చేస్తూ.. డిబేట్‌లోనూ ఆమెపై ట్రంప్ పైచేయి సాధించారు. అమెరికన్లకే తొలి ప్రాధాన్యం ఇస్తాను, యుద్ధాలను ఆపేస్తాను, వలసలను అడ్డుకుంటాను.. అనే నినాదాలతో బరిలోకి దిగిన ట్రంప్ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విధంగా జయభేరి మోగించారు.

# మహారాష్ట్ర ఎన్నికలు.. మహా వికాస్ అఘాడి మేనిఫెస్టో ఇదే

**ముంబై:** మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేశాయి. పోటాపోటీగా మేనిఫెస్టోలను కూడా విడుదల చేశాయి. ఇవాళ ఉదయం బీజేపీ సారథ్యంలోని కూటమి మేనిఫెస్టో విడుదల చేయగా.. కొద్దిసేపటికే ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి కూడా మేనిఫెస్టోని ప్రకటించింది. తమ కూటమి అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో కుల గణనను అమలు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ పరిమితిని పెంచుతామని ప్రకటించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "మహారాష్ట్రలో కుల గణన చేపడతాం. తమిళ నాడు తరహాలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని పెంచుతాం. కుల గణన ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి కాదు. వివిధ వర్గాలకు చెందిన వారు మరింత ప్రయోజనాలను పొందేలా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం" అని ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని శూన్యంగా చూపించారంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన విమర్శలపై ఖర్గే ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోదీ ఒక అబద్ధాల రారాజు అని ఆయన అభివర్ణించారు.



**మేనిఫెస్టో ఇదే..**

మహా వికాస్ అఘాడి ప్రకటించిన మేనిఫెస్టోలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఆరోగ్యం వంటి రంగాలకు సంబంధించి ప్రధానంగా 5 హామీలు ఉన్నాయి. "మహారాష్ట్ర అభివృద్ధి కోసం మాకు ఐదు స్తంభాలు ఉన్నాయి. మా ఐదు హామీలు రాష్ట్రంలోని కుటుంబాల అభ్యున్నతికి దోహదపడతాయి. ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపు రూ.3.5 లక్షల ప్రయోజనాలు లభిస్తాయి" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా ప్రకటించారు. రాజస్థాన్‌లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని మహారాష్ట్రలో అమలు చేస్తామని ఖర్గే తెలిపారు. ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.

**రైతు రుణ మాఫీ..**

రైతులకు రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని మహా వికాస్ అఘాడీ హామీ ఇచ్చింది. కాగా రూ.3 లక్షలకు పైగా రుణాలను చెల్లించే రైతులకు రూ.50,000 సాయం అందిస్తామని తెలిపింది. నిరుద్యోగుల విషయానికి వస్తే గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమా చదవిన నిరుద్యోగ యువకులకు నెలకు రూ.4,000 ఇస్తామని ప్రకటించారు.

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**శ్రీనగర్:** ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఒక ఆర్మీ అధికారి మరణించగా ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. జమ్ముకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మారుమూల అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీ జవాన్ల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 2 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ మరణించినట్లు ఆర్మీ వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరో ముగ్గురు కమాండోలు గాయపడినట్లు పేర్కొంది. కిష్త్వార్‌లో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌లో భాగమైన నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ ఎంతో ధైర్యంతో ఉగ్రవాదులతో పోరాడి అమరుడైనట్లు వైట్ నైట్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొంది. కాగా, ఇద్దరు విలేజ్ డిఫెన్స్ గార్డులైన నజీర్ అహ్మద్, కుల్దీప్ కుమార్‌ను ఉగ్రవాదులు కాల్చి చంపారు. దీంతో జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా కిష్త్వార్ అడవులలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరుపుడంతో ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి.

## పరారీలో తమిళ నటి కస్తూరి..
## ఫోన్ స్విచ్చాఫ్.. ఇంటికి తాళం..!

తెలుగు వారిని కించపరిచే వ్యాఖ్యలు చేసిన తమిళ నటి కస్తూరి పరారీలో ఉన్నారు. ఆమె ఫోన్ కూడా స్విచ్చాఫ్ చేసి ఉంది. ఇంటికి తాళం వేసింది. దాంతో ఈ కేసులో కస్తూరికి సమన్‌లు ఇవ్వడం పోలీసులకు కష్టంగా మారింది. కొద్ది రోజుల క్రితం నటి కస్తూరి తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ రాజకీయ సభలో ఆమె తెలుగు వారిని కించపరుస్తూ మాట్లాడారు. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు మండిపడ్డాయి. దాంతో ఆమె తన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. తాను తెలుగు వారిని కించపరిచే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని ప్రకటించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మూడు రోజుల క్రితం కస్తూరిపై చెన్నైలో ఇదే విషయమై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆమెకు సమన్‌లు అందజేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోన్ చేశారు. ఫోన్ కూడా స్విచ్చాఫ్ వచ్చింది. దాంతో నటి కస్తూరి పారిపోయారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆమె ఎక్కడుందనే విషయంలో స్పష్టమైన సమాచారం లేదు. అన్నమయ్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కస్తూరి ఆ తర్వాత పలు సినిమాల్లో నటించారు. ఓ తెలుగు సీరియల్‌లోనూ లీడ్ రోల్ పోషించి మంచి గుర్తింపు పొందారు. అందుకే తెలుగులో అవకాశాలు పొందుతూ తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల నటి కస్తూరీ ఓ రాజకీయ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె.. 'తమిళనాడులో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగువారు వచ్చేవారు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

## రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ దాడి


రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో గత కొన్నిరోజులుగా ఇరు దేశాలు పరస్పరం డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా, ఉక్రెయిన్ ఏకంగా 34 డ్రోన్లతో రష్యా రాజధాని మాస్కో నగరంపై దాడి చేసింది. అయితే, ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేశామని రష్యా సైన్యం ప్రకటించింది. మాస్కో దిశగా వస్తున్న 34 డ్రోన్లను కూల్చివేశామని, ఇతర ప్రాంతాల్లో మరో 36 డ్రోన్లను కూల్చివేశామని వెల్లడించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో, మాస్కో నగరంలోని మూడు ఎయిర్ పోర్టులకు వచ్చే విమానాలను దారి మళ్లించారు. 2022లో యుద్ధం మొదలయ్యాక రష్యా రాజధానిపై ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో ఇదే పెద్దది. కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ స్పందిస్తూ... రష్యా ఇటీవల తమ దేశంపై 145 డ్రోన్లతో దాడి చేసిందని ఆరోపించారు.

## మహారాష్ట్ర తదుపరి సీఎం షిండే కాదా?..
## అమిత్‌షా ఏమన్నారంటే



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ప్రభుత్వం తిరిగి గెలిస్తే పగ్గాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరు? దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడిక్కడ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మహాయుతి ప్రభుత్వం పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని, ఎన్నికల అనంతరం భాగస్వామ్య పార్టీలు సమావేశమై తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. భాగస్వామ్య పార్టీలైన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ తమతమ మేనిఫెస్టోలను విడుదల చేశాయని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలకు చెందిన మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి హామీల ప్రాధ్యాన్యతా క్రమాన్ని నిర్ధారిస్తుందని అమిత్‌షా తెలిపారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేనే అని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలు సమావేశమై సీఎంను నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్ధవ్ థాకరే శివసేన, శరద్ పవార్ ఎన్‌సీపీ చీలిపోవడానికి కారణం వివరిస్తూ, ఏక్‌నాథ్ షిండేకు బదులుగా ఉద్ధవ్ థాకరే తన కుమారుడికి ప్రాధాన్యత నిచ్చారని, అజిత్ పవార్‌కు బదులు తన కుమార్తెకు శరద్ పవార్ ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆ పార్టీల్లో చీలిక వచ్చిందేకానీ, బీజేపీ కారణంకాదన్నారు. అన్నారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను బీజేపీ బలహీనపరుస్తోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం కల్పించిందని, తాము రిజర్వేషన్లను పటిష్టం చేశామని చెప్పారు. కులాల పరంగా దేశాన్ని విడకొట్టేందుకే కాంగ్రెస్ కుల రాజకీయాలు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు. ఎంవీఏ హయాంలో పెట్టుబడుల విషయంలో మహారాష్ట్ర వెనుకబడిందనే వాదనను అమిత్‌షా తోసిపుచ్చారు. ఎంవీఏ హయాంలో గత రెండేళ్లలో ఎఫ్‌డీఐల పరంగా రాష్ట్రం 4వ స్థానంలో ఉందని, అత్యధిక ఎఫ్‌డీఐలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు.

## కాంగ్రెస్‌కు షాక్.. ఆప్‌లో చేరిన సీనియర్ నేత



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నేత ఆ పార్టీని వీడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. అయితే దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత మతీన్ అహ్మద్ ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. 1993 నుంచి 2013 వరకు ఢిల్లీలోని సీలంపూర్ స్థానం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్ స్థానం నుంచి ఆప్ తరుపున ఆయన పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది. కాగా, మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలస్యమైనప్పటికీ ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరి జుబేర్ అహ్మద్, ఆయన భార్య, కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుఫ్తా చౌదరి అక్టోబర్‌లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.